కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 11, ఫిబ్రవరి 2026 16 పేజీలు






# నేడే.. పుర పోరు

## సర్వం సిద్ధం చేసిన అధికారులు

- ఓటుకు 5 వేల వరకు పంపిణీ చేసిన అభ్యర్థులు
- 800 మంది పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు
- సిరిసిల్ల, వేములవాడలో 144 సెక్షన్ అమలు
- నేటి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- సర్వ శక్తులు ఒడ్డి హోరాహోరిగా తలపడ్డ అభ్యర్థులు
- ఈ నెల 13న సినారెలో ఎన్నికల కౌంటింగ్

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్దం చేశారు. బుదవారం జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టడానికి ఓట్లకు నోట్లు ఇచ్చి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసింది. ఓటర్లను ప్రలోభపెట్టి డబ్బులు పంపిణీ చేశారు. ఐదు వందల నుంచి మొదలుకొని 5 వేల రూపాయల వరకు ఓటర్లకు డబ్బులు అందించారు. నామినేషన్ల ఉపసంహరణ తరువాత వారం రోజుల నుంచి సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటిల్లో సర్వశక్తులు ఒడ్డి హోరాహోరీగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు తలపడ్డారు.

నువ్వా నేనా అనే రీతిలో ఈ పార్టీలు ఎవరికి వారు ప్రత్యర్థి కంటే కనీసం రెండు సీట్లు అధికంగా సాధించి మున్సిపాలిటిపై తమ జెండా ఎగురవేయాలని బావిస్తున్నాయి. పోలింగ్‌కు ఒక రోజు గడువు మాత్రమే ఉండడంతో నిద్రాహారాలు మాని గెలుపు కోసం అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకరికి మించి ఒకరు ప్రచార యుద్దాన్ని కొనసాగించి కులమతాలను, డబ్బును అస్త్రాలుగా వినియోగిస్తూ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు వ్యూహాత్మంగా ముందుకు సాగారు. సిరిసిల్లలో స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



2 లో..

# నోటిమాట కాదు.. నోటు దే గెలుపు!

## పురపాలిక ఎన్నికల్లో ఓటర్లపై ప్రలోభాల రాజకీయాలు



గోదావరిఖని ,ప్రభాతవార్త: పురపాలిక ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రంతో తెరపడినా, రాజకీయ వేడి మాత్రం ఇంకా తగ్గలేదు. బహిరంగ సభలు, రోడ్ షోలు ఆగిపోయినా.. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు మాత్రం మరింత ఉధృతమయ్యాయి. మాటల హామీలు కాదు.. నేరుగా నోటుమాటే ఓటర్లను ఆకట్టుకునే సాధనంగా మారింది.ఇన్నాళ్లు మందు విందులు, భోజన కార్యక్రమాలతో ఓటర్లకు గాలం వేసిన అభ్యర్థులు, ప్రచారానికి తెరపడిన వెంటనే వ్యక్తిగత సంప్రదింపులపై దృష్టి పెట్టారు. ఇంటింటికీ వెళ్లి మచ్చిక చేసుకునే ప్రయత్నాలు మొదలయ్యాయి. చిన్న చిన్న అవసరాలను ఆసరాగా చేసుకుని, వ్యక్తిగతంగా ప్రయోజనం చేకూరుస్తామని హామీలు ఇస్తున్నారు.కొన్ని చోట్ల తీర్థయాత్రలకు తీసుకెళ్తామని, మరికొన్ని చోట్ల పని ఇప్పిస్తామని, ఇంకొన్ని వార్డుల్లో వ్యక్తిగత సమస్యలు పరిష్కరిస్తామని చెప్పుకుంటూ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు బేరసారాలు కొనసాగుతున్నాయి.

నమ్మకం కలిగేలా ముందుగా కొంత నగదును ముట్టజెప్పి, మిగతా మొత్తాన్ని పోలింగ్ తర్వాత ఇస్తామని చెప్పే ప్రయత్నాలూ సాగుతున్నట్లు సమాచారం.వార్డుల పరిధిలో ఉన్న కుల సంఘాలు, యువజన సంఘాలు కీలకంగా మారాయి. వీటిని లక్ష్యంగా చేసుకుని అభ్యర్థులు ప్రత్యేకంగా సమావేశాలు

2 లో..



2 లో..

# మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుమున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజున జగిత్యాల పట్టణాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బాధ్యతల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్, బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని, ఎన్నికల సిబ్బంది కి ఏర్పాటు చేసిన

# నేడే.. పుర పోరు

### మొదటి పేజీ తరువాయి..

కేటీఆర్ మున్సిపల్‌పై తిరిగి గులాబీ జెండాను ఎగుర వేయాలని సవాల్‌గా తీసుకుని పార్టీ శ్రేణులను సిద్ధం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ కూడ అధికారంలో ఉండడం తమకు కలిసి వస్తుందని ఆశిస్తూ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున కెకె మహేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్‌లు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తు ఈ సారి ఎలాగైన మున్సిపాలిటిని చేజిక్కించుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అలాగే బిజెపి గతంలో కంటే అధికంగా స్థానాలు సాధించి పట్టు నిలుపుకోవాలనే లక్ష్యంతో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఉన్నారు. వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపాలిటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే సంకల్పంతో ఉన్నారు. అక్కడ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కూడ గట్టి పోటీ ఇస్తున్నాయి. బుధవారం ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓట్లను కొనుగోలు చేయడంపైనే అభ్యర్థులు దృష్టి సారించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల పోలింగ్ కొనసాగనుంది.

రెండు మున్సిపాలిటిల్లో 67 వార్డులు, లక్ష 22 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులుండగా వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు న్నాయి. మొత్తం కలిపి 67 వార్డులున్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేముల వాడలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరి సిల్లలో 170 మంది అభ్యర్థులు, వేములవాడలో 113 మంది బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సి పల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళ ఓటర్లు, 06 ఇతర ఓట్లు ఉండగా మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళ ఓటర్లుండగా 18 ఇతరులు ఉన్నారు. మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. సిరిసిల్ల పరిధిలో రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడలో 12 మంది అధికారులు మొత్తం 27 మంది కాగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్లలో 15, వేములవాడలో 12 మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీంలు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, 140, వేములవాడలో 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటిలలో కలిపి ఏపిఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపిఓలు మొత్తం 630 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. సిరిసిల్లలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడలో 300 మొత్తం 700 మందిని నియమించారు. ఎన్నికల కోసం 800 మంది పోలీసులతో గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు మున్సిపల్ పరిధిల్లో రూట్ మొబైల్స్ 17, జోనల్ టీమ్స్ 06, రిజర్వ్ టీమ్స్ 04, స్ట్రైకింగ్ ఫోర్స్ 02, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 02లను ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగే మున్సిపాలిటిల్లో 163 బిఎన్ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత ఈనెల 13న సినారె కళామందిరంలో ఎన్నికల కౌంటింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోటిలో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు దీమాలో ఉండగా బరిలో నిలిచిన అభ్యర్థులు అందరు డబ్బులు పంపిణీ చేయడంతో గెలుపుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# నోటిమాట కాదు.. నోటు దే గెలుపు!

### మొదటి పేజీ తరువాయి..

నిర్వహిస్తున్నారు. అలాగే వినాయక మండళ్లు, శారదాదేవి మండలి సభ్యులు, మహిళా మండలి సభ్యులకు అనేక రకాల హామీలు ఇస్తూ ఆకర్షించేందుకు ప్రయత్నిస్తు న్నారు. సంఘాల ప్రభావంతో ఓటర్లపై పట్టు సాధించాలనే వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని వార్డుల్లో అయితే కుల సంఘాలకు వంటపాత్రలు కొనిచ్చిన ఘటనలు కూడా చర్చనీయాంశంగా మారాయి. మరికొందరు అభ్యర్థులు వివిధ రకాల కానుకలు ఇస్తామని చెప్పి, తమకు అనుకూలంగా వాతావరణం సృష్టించేందుకు యత్నిస్తున్నారు. ప్రచారం ముగిసినప్పటికీ, ఈ రహస్య కార్యకలాపాలు రాత్రివేళల్లో మరింత ఊపందుకున్నాయి. అధికారికంగా మోడల్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ, కళ్లకు కనిపించకుండా ప్రలోభాలు పంచే వ్యవహారం ఆందోళన కలిగిస్తోంది. ప్రజా స్వామ్యానికి గుండెకాయగా నిలిచే ఎన్నికల వ్యవస్థ, నోటుమాటతో మసకబారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చైతన్యవంతమైన ఓటర్లు వీటికి దూరంగా ఉండాలని పలువురు కోరుతున్నారు.ప్రచార హామీలు కాదు.. అభివృద్ధి ప్రణాళికలే ఓటర్ల నిర్ణయానికి ఆధారం కావాల్సిన సమయంలో, ప్రలోభాల రాజకీ యాలు మళ్లీ తెరపైకి రావడం ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చివరకు ఓటరు తీర్పు ఏ దిశగా సాగుతుందోనన్న ఉత్కంఠ వార్డులన్నింటిలోనూ నెలకొంది.

# మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### మొదటి పేజీ తరువాయి..

భోజనాలను స్వయంగా పరిశీలించారు. వంట మరియు భోజనాల ప్రదేశంలో పరిశుభ్రత పాటించాలని, రుచికరమైన వంటలు ఎన్నికల సిబ్బందికి అందించాలని ఆదేశించారు. భోజనాల అనంతరం ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లకు ఎన్నికల సామాగ్రితో ఏర్పాటు చేసిన బస్సుల్లో సమయానికి చేరుకోవాలని, అధికారులు ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 5 మున్సిపాలిటీలైన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల మరియు మెట్‌పెల్లి లలో మొత్తం 136 వార్డులుండగా, 2,31,627 మంది ఓటర్లు కలరు. ఇందుకోసం మొత్తం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 455 మంది పోలింగ్ అధికారులు, 455 మంది సహాయ అధికారులు, 1637 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధులు కేటాయించామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఉంటుందని పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి నేరుగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 24 గంటలపాటు టోల్ ఫ్రీ 96662 34383 ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని ప్రభాతవార్త

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం మంథని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీల లో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆయన వెంట లోకల్ బాడీస్ అరుణ శ్రీ, ఆర్డీవో సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు .

# పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్‌కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని, పోలింగ్ కేంద్రాల్లో 100,200మీటర్ల పరిధిలో అనాధికార వ్యక్తులు ఉండకూడదని నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటీల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ శబరీష్ కోరారు.

# ధర్మసాగర్ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల సందర్శించిన సర్పంచ్ జ్యోతి

ధర్మసాగర్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త ):

ధర్మసాగర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా బోధన పాఠశాల నిర్వహణపై వివరాలు సేకరించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ జ్యోతి స్వయంగా భోజనాన్ని తిని రుచి చూశారు. భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నారని ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణికి రూ.51,149 కోట్ల బకాయిల భారం

కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో చెల్లింపులు శూన్యం
బొగ్గు బకాయిలు రూ.21,149 కోట్లు..
విద్యుత్ బకాయిలు రూ.30 వేల కోట్లు
రెండేళ్లలోనే మరో రూ.25,149 కోట్ల బకాయిల పెరుగుదల
చెల్లింపులు లేక ఆర్థిక సంక్షోభంలో సింగరేణి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బొగ్గు, విద్యుత్ బకాయిలు ఏకంగా రూ.51,149 కోట్లకు చేరడం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ , ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్, టీఎస్‌పీసీసీ వంటి విద్యుత్ సంస్థల ద్వారా ఈ బకాయిలు పేరుకుపోయినట్లు సమాచారం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సింగరేణికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా బొగ్గు బకాయిలు రూ.21,149 కోట్లకు, విద్యుత్ బకాయిలు రూ.30 వేల కోట్లకు పెరిగి మొత్తం రూ.51,149 కోట్లకు చేరాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో బొగ్గు, విద్యుత్ బకాయిలు కలిపి సుమారు రూ.26 వేల కోట్లే ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే మరో రూ.25,149 కోట్ల బకాయిలు పెంచిందని సింగరేణి వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.ఈ బకాయిల ప్రభావం సంస్థ రోజువారీ ఆర్థిక లావాదేవీలపైనే తీవ్రంగా పడుతోంది. నిధుల కొరత కారణంగా కొత్త డంపర్లు, డోజర్లు, హాలర్లు వంటి ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. ఉత్పత్తి సామర్థ్యం పెంచాల్సిన సమయంలో పెట్టుబడుల లేమితో గనుల అభివృద్ధి నిలిచిపోతోంది.సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 50 శాతానికి పైగా రాష్ట్ర జెన్కోకే సరఫరా అవుతున్నప్పటికీ, కొనుగోలు చేసిన బొగ్గుకు చెల్లింపులు చేయకపోవడం సంస్థను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలే బకాయిలు చెల్లించకపోతే సింగరేణి మనుగడ ఎలా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ పరిస్థితి కార్మికులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. మెరుగైన వైద్య సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారు. అంతేకాకుండా, సంస్థకు గర్వకారణమైన సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయకపోతే, సింగరేణి సంస్థతో పాటు దానిపై ఆధారపడిన లక్షలాది కుటుంబాల భవితవ్యమే ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సింగరేణి బతుకే రాష్ట్ర ప్రయోజనమని గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ రోజురోజుకీ బలపడుతోంది.

## నేరాలు-దారుణాలు

## పొలంలోకి దూసుకెళ్లిన కారు

### -ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్రగాయాలు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



కారు అదుపు తప్పి ప్రమాదవశాత్తు పొలంలో బోల్తా పడగా ఉపాధ్యాయుడికి గాయాలైన ఘటన కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామశివారులో మంగళవారం చోటు చేసుకుంది. నిమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణ ప్రసాద్ వేకువజామున పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు తన కారులో సిరిసిల్ల నుండి బయలుదేరాడు. కారు నడుపుతున్న తరుణంలో కళ్లకు చీకట్లు రావడంతో ఉన్నట్టుండి ఒక్కసారిగా కారు రోడ్డుపై నుండి అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. కారు రెండు సార్లు పల్టి కొట్టడంతో కాలికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే సిరిసిల్లలోని ఓ దవాఖనకు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## ఫిబ్రవరి 12 సమ్మెపై అర్జీ-1 అధికారుల విజ్ఞప్తి

### -విధులకు హాజరై సింగరేణిని కాపాడుకుందాం

### -ఉద్యోగులకే నష్టం చేసే చర్యలపై ఆలోచించాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండాలని సింగరేణి రామగుండం ఏరియా-1 అధికార ప్రతినిధులు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. సమ్మె పేరుతో చేపట్టే చర్యలు సంస్థను నష్టాల బాటలోకి నెట్టే ప్రమాదం ఉందని, చివరికి దాని ప్రభావం ఉద్యోగులపైనే పడుతుందని వారు స్పష్టం చేశారు.దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణి కోల్ మైన్స్‌ను కాపాడుకోవడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ఈ సమయంలో సమ్మెలు, ఆందోళనలు సంస్థ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.సంస్థ అభివృద్ధి, ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం అన్నీ పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, ఆలోచన లేకుండా తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలంలో నష్టాన్ని మిగులుస్తాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్చలే సరైన మార్గమని, సమ్మె వల్ల ప్రయోజనం కంటే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు.అందువల్ల ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన సమ్మెకు అర్జీ-1 ఏరియాకు చెందిన ఉద్యోగులు దూరంగా ఉండి విధులు నిర్వహించాలని అధికారులు కోరారు. సింగరేణి పరిరక్షణే లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## నీటి ఎద్దడి నివారణకై ప్రత్యేక చర్యలు

### -ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త:



రానున్న వేసవిలోగ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు ఎంపీడీవో శైలజ రాణి పేర్కొన్నారు.మంగళవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో త్రాగునీటి ఎద్దడి పైస్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వేసవి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీరు అందించడం కోసం నిలిచిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు,పారిశుద్ధ్య , డ్రైనేజ్, పలు సమస్యల పైన గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఎంపీడీవో శైలజ రాణి , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శృతి దృష్టికి తీసుకువచ్చారు .మిషన్ భగీరథ పనులు తొందరగా పూర్తి చేస్తామని ఏఈ శృతి హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచ్ ను ఎంపీడీవో శైలజ రాణి ప్రత్యేక అభినందనలు తెలుపగా మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ,వార్డ్ మెంబర్ రేండ్ల కుమారస్వామి, సిబ్బంది, పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని వేగురుపల్లి గ్రామానికి చెందిన గాడి చర్ల గణేష్ (23) అనే యువకుడు చికిత్స పొందు హైదరాబాదులో మృతి చెందిన్నట్లు మంగళవారం గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వేగురుపల్లి గ్రామానికి చెందిన దాడిచర్ల మల్లేశం కుమారుడు గణేష్ ఇటీవల జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా వారి బంధువుల ఇంటి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గంగిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు బైక్ చెట్టుకు ఢీకొన్ని గణేష్ కు తీవ్ర గాయాలు కాగా, వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గణేష్ సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఒక్కగాను ఒక్క కొడుకు గణేష్ మృతి చెందడంతో తండ్రి మల్లేశం కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి

## దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ పిలుపు

రామగిరి ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో ఏ ఎల్ పి మైన్ పై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ డి కొమురయ్య, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సమ్మె యొక్క డిమాండ్లు కేంద్ర ప్రభుత్వం 4 కోడ్లను వెంటనే రద్దు చేయాలి. బొగ్గుతోపాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ,స్వదేశీ పెట్టుబడులను తక్షణమే రద్దు చేయాలి,ప్రభుత్వ నేతృత్వంలోనే భారీ పారిశ్రమలు చిన్న మధ్యతరగతి పారిశ్రమలు కొనసాగాలి,తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలి పర్మినెంట్ కార్మికులతో బొగ్గు ఉత్పత్తి చేయాలి. హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తక్షణమే నిర్మించాలి. కార్మికులకు సొంతింటి కల ఆకాంక్షను తక్షణమే నెరవేర్చాలి. పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల కు తక్షణమే నియమంకాలు చేపట్టాలి.ప్రతినెల మెడికల్ బోర్డు కొనసాగించాలి. కారుణ్య నియామకాల ద్వారా డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి, పిట్ సెక్రెటరీ గంగాధర్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాయి కృష్ణ, పీట్ సెక్రటరీ మందల కొమురయ్య,సర్వన్, సిఐటియు ఎద్దు కుమార్, వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ పీట్ కార్యదర్శి వివి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ యూనియన్ల నాయకులు కాకార్మికులు కార్మికులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్ కోర్స్ ప్రారంభం

ప్రభాతవార్త ఏటూరు నాగారం:

ఫిబ్రవరి 10 స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును జి. జయప్రకాశ్ ఎల్ డి ఎం !! ఎస్బిఐ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు.

## ఓటుకా.. కార్డు తీసుకెళ్లండి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఫిబ్రవరి 11 బుధవారం జరుగ నున్న మున్సిపాలిటీ పోలింగ్ లో ఓటు వేసేందుకు ఓటర్లు చూపాల్సిన గుర్తింపు కార్డులపై అవగాహన కోసం తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వివరించారు. ఓటింగ్ కు వెళ్లే ముందు ఫోటో ఓటర్ చిట్టీతో పాటు ఓటర్ ఐడి కార్డు లేదా ఎన్నికల కమిషన్ సూచించిన ఏదయినా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి.ఆధార్ కార్డు,పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టార్ సంస్థ లు, స్థానిక సంస్థలు ఫోటో తో జారీ చేసిన గుర్తింపు కార్డులు, తపాల శాఖ, పబ్లిక్ సెక్టర్ బ్యాంకు జారీ చేసిన ఫోటో తో కూడిన పాస్ పుస్తకాలు, ఆదాయపు పన్ను గుర్తింపు కార్డు,ఫోటో తో కూడిన పింఛన్ కార్డులు,వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ఫోటోతో కూడిన లోక సభ, రాజ్యసభ సభ్యుల గుర్తింపు కార్డులు, ఫోటో తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకం, ఉపాధి హామీ జాబ్ కార్డులు.ఫోటో తో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సర్టిఫికెట్,ఫోటో తో కూడిన స్వాతంత్ర్య సమర యోధుల గుర్తింపు కార్డు,లేబర్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా గుర్తింపు కార్డు,ఫోటో తో కూడిన ఆయుధ లైసెన్సు కార్డులు.

# కోరుట్ల వార్త

# నేడే మున్సిపల్ ఎన్నికలు

**ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా ఎన్నికల అధికారి సత్యప్రసాద్**

**ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

కోరుట్ల, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక భద్రత ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణ శివారు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. బుధవారం జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి 102 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది



జాబితను ఆయన పరిశీలించి, సిబ్బందికి అందించిన ఎన్నికల సామాగ్రి ని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చి, ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని, అలసత్వం వహించే ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సిబ్బంది, భద్రత సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. రూట్ల ఆధారంగా ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల ఎన్నికల సామాగ్రిని వరుస క్రమంలో అందించిన అధికారులు సామాగ్రిని తనిఖీ చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందిని బూత్లకు తరలించేందుకు 17 వాహనాలను సిద్ధం చేశారు.పట్టణంలో 33 వార్డుల్లో బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించే ఎన్నికల కోసం 27 లోకేషన్స్లో 11 రూట్లు, 102 పోలింగ్ బూత్లను వార్డుల వారిగా ఏర్పాటు, ఆయా పోలింగ్ బూత్ల 102 మంది పివోలు, 102 మంది ఏపీవోలు, 306 మంది ఓపీవోలను, ఆర్వో, ఏర్వోలు 13 మంది చొప్పున నియమించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఎస్పీ సూచనలు చేశారు. ఎన్నికల్లో బందోబస్తు కోసం ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 161 పోలీసులను నియమించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహశీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్పల్లి డీఎస్పీ రాములు, సీఐ సురేష్బాబు, సర్కిల్ పరిధిలో ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థుల విజయ ప్రభంజనం

కోరుట్ల, ప్రభాతవార్త :



శాతవాహన యూనివర్సిటీ సోమవారం సాయంత్రం ప్రకటించిన డిగ్రీ మొదటి మూడవ,ఐదవ సెమిస్టర్ ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థులు విజయ ప్రభంజనం సృష్టించారు. బిఎస్సి, ఎంపిసిఎస్ ఫలితాలలో కూన పెల్లి మోనిక 9.40, బీకాం లో సాల్వనాజ్ 8.92, బీకాం మనీషా 8.90, ఎంపిసిఎస్ లో కేలేటి భవాని 8.80, ఎంఎస్సిడిఎస్ లో డి. అభినయ 8.21, ఎ. సాయి సుధ 8.01, ఎంఎస్సిసిఎస్ లో డి. వర్షిణి 8.41, జి.లహరి 8.35, బిజెడ్సి లో చింతకుంట హర్షిణి 8.83, అల్లే. స్నేహ 8.71, బిబిఎ లో దురిశెట్టి విశాల్ 6.94, న్యామతబాద్ కళ్యాణ్ 6.30 సాధించారు. III సెమిస్టర్ ఫలితాలలో బీకామ్ లో సిరికొండ వైష్ణవి 8.63 , జీకురి వర్ష 8.40, ఎంపీసీఎస్ లో సానియా అఫ్రీన్ 8.36,గట్ల లిఖిత 7.90, ఎమ్మెస్సిడిఎస్ లో శ్రీవల్లి 8.51, బి. శివాణి 8.23, బి జెడ్ సి లో బాలే దివ్య విద్య సాగర్ 8.30, బొలిశెట్టి సౌమ్య 8.27, బి బి ఏ లో ఓటకారి నిఖిత 8.12, మహమ్మద్ అహమ్మద్ 7.70, ఎస్జిబిఎ సాధించారు. వీరిని కళాశాల చైర్మన్ యాద రామక్రిష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజు కుమార్,అధ్యాపక బృందం పాల్గొన్నారు

## అనుమానస్పద వెండి పూత గల ఫోటో ఫ్రేమ్స్ స్వాధీనం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వార్డు టీం నమ్మదగిన సమాచారం మేరకు 24వ వార్డులోని శ్రీనివాసు అనే వ్యక్తి ఇంట్లో సెర్చ్ చేయగా అనుమానాస్పదమైన 712 వెండి పూత కలిగిన వెంకటేశ్వర స్వామి, జీసస్ కి సంబంధించిన ఫోటో ఫ్రేమ్స్, 270 స్వీట్ బాక్సులు లభించినవి. వాటిని తదుపరి విచారణ నిమిత్తం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఆదేశాల మేరకు సేఫ్ కస్టడీ గురించి పోలీస్ స్టేషన్ కి ఇవ్వడం జరిగింది. ఇట్టి ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ విచారణ అనంతరం తగు చర్య ఉండబడును ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదని ఎస్సై చిరంజీవి తెలిపారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనతనిఖీ రూ. 60 వేల నగదు లభించగా ఎలక్షన్ అబ్జర్వర్ ఆదేశాల మేరకు సేఫ్ కస్టర్డ్ నిమిత్తం పోలీస్ స్టేషన్ కి అప్పగించడమైనది. దీనిపై సైతం ఎలాంటి కేసు నమోదు చేయలేదని, దీని యందు గ్రీవెన్స్ కమిటీ ముందు విచారణ తరువాత తగు చర్య తీసుకోబడుతాయని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న సామాజిక వేత్త

**తుడి లచ్చన్న**

గంగాధర,ప్రభాత వార్త:

చొప్పదండి నియోజకవర్గం లో ఎవరికి ఏ ఆపద వచ్చిన పెద్ద అన్నయ్య గ ముందుకు వస్తు ఆపద లో ఆదుకుంటు మానవత్వం ని చాటుకుంటున్నారు సామాజిక వేత్త తుడి లచ్చన్నివరాల్లోకి వెళితే గంగాధర మండలం నారాయపూర్ గ్రామనికి చెందిన చిలుముల్లా సంజయ్ నిరీక్షణ దంపతులకు ఏడు నెలల కూతురు కు బాడీ ఎదుగుదల లేక హాస్పిటల్ లో చూపించాగా డాక్టర్ లు న్యూరో గ్రోత్ ప్రాబ్లమ్ అని తెలిపారు నిరుపేద కుటుంబ చెందిన సంజయ్ డెలివరీ బాయ్ గ పని చేస్తూన్నాడు ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్యం ఖర్చుల కోసం టీ ల్ యువసేన ను కాలువగా సామాజిక వేత్త తుడి లచ్చన్న హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కి ఇరువైవేల రూపాయలు మానవతా హృదయం తో అందజేశారుఇక్కడ టి ల్ యువ సేన సభ్యులు,తదితరులు ఉన్నారు



## అబ్దుల్ కలాం సుసంపన్న జీవితం మనకు ఆదర్శం కావాలి

**వ్యక్తిత్వ వికాస నిపుణులు**

**లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి,**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.



నేటి డిజిటల్ యుగపు భారతీయ యువతకు నిరంతరం స్ఫూర్తి ప్రదాతలుగా ఏ పి జె అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లాంటి మహోన్నత ఆధునిక వ్యక్తుల జీవితాలు మన ఎదుగుదలకు దారి దీపాలుగా నిలుస్తున్నారని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్ ప్రాంగణంలో లీడ్ ఇండియా నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి వెలిగించి మాట్లాడుతూ భారతీయ హృదయ స్పందనను పశ్చిమ దేశాలకు పరిచయం చేసిన అబ్దుల్ కలాం, స్వామీ వివేకానందుడు లాంటి అత్యంత ప్రతిభావంతులు ధైర్యసాహసాలను ప్రదర్శించి తమ విజ్ఞాన పరాక్రమాన్ని రుచి చూపిన బహుముఖ ప్రజ్ఞాశాలులుగా మన యువ భారతానికి మార్గదర్శకులుగా వెలుగొందుతున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో పాఠశాల విద్య పునాదిగా నిలుస్తుందని, ఈ దశలో విద్య, వివేకం, సంస్కారం, ఆకర్షణీయ వ్యక్తిత్వం, అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు తప్పనిసరిగా అవలర్చుకోవాలని సూచించారు. నో టీచర్ విల్ టీచ్ యు ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా స్టేట్ ట్రెనింగ్ కోఆర్డినేటర్ తాడూరు శ్రీనివాస ఆచార్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆధునిక సమాజంలో గ్లోబల్ స్కిల్స్. మానవత విలువలు. సామాజిక అభివృద్ధి. శారీరక అభివృద్ధి. అలవాటు చేసుకోవాలి. పరీక్షలు అంటే పండుగలాగా భావించాలి. పరీక్షలలో భయాన్ని ఎలా తొలగించాలి. అనేటువంటి అనేక అంశాల పైన శ్రీనివాస ఆచార్య వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోపాఠశాల హెచ్ఎం షేక్ చాంద్!! సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో లీడ్ ఇండియా సైనికులు , పి శ్రీనివాస్, చిరంజీవిలు మాట్లాడుతూ నేటి యువత విద్య, వినయాల్తో చదువుతూ సుసంపన్న స్థాయికి చేరి ఇతరులకు ప్రేరణగా నిలుస్తూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు గౌరవ అతిథులుగా పాల్గొనగా. పాఠశాల ఉపాధ్యాయులు, 200లకు పైగా విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల నిర్వహించిన దేశ భక్తి గీతాలాపనతో ప్రాంగణమంతా సందడిగా మారింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన సిబ్బంది అతిథులను సముచితంగా సన్మానించారు.

## సీఎం కప్ లెవల్-2 పోటీలలో కేపీఎస్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ లెవల్-2 క్రీడా పోటీలలో కేపీఎస్ విద్యార్థులు సత్తా చాటారు. బాలుర చెస్ లో గుజ్జెటి పూజిత్, శివమణి, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ శ్రీలక్ష్మి - 2వ స్థానంషాట్పుట్ లో డి. మనసా - 1వ స్థానం, టి. సహస్ర సింగ్ - 2వ స్థానం, 400 మీటర్ల పరుగుపందెం లో మనసా - 2వ స్థానంఖో ఖో లో హేమ చార్వి, టి. తాసిని - 1వ స్థానంకబడ్డీ లో ఎన్. తేజస్విని - 2వ స్థానం లో విజేతలుగా నిలిచారు. విజేతలను జగిత్యాల జిల్లా డీఈఓ కే.రాము, కోరుట్ల ఎంఈవో గంగుల నరేషం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందుకున్నారనిపాఠశాల ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు.

## శివదీక్ష స్వాములకు అన్న ప్రసాదం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఆలయంలో మంగళవారం శివదీక్ష స్వాములకు ఆర్ఐ ప్రవీణ్ కుమార్ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజులుగా దీక్షలో వున్న స్వాములకు సేవచేసే భాగ్యం కల్గినందుకు ఆనందంగా ఉందని, వారి సేవ చేసే భాగ్యం ఇచ్చిన ఆ పరమేశ్వరునికి రుణపడి వుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిందర్ లతో పాటు గురుస్వామి జిన్న నరేష్, శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**28 వార్డులకు 58 పోలింగ్ కేంద్రాలు**

**మొత్తం 40వేల 877 ఓటర్లు**

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపాలిటీలో ప్రజాస్వామ్య పండుగకు వేళయ్యింది. ఈ రోజు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ప్రతి ఓటరు నిర్భయంగా, స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి సందర్శించిన కలెక్టర్ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులు, సిబ్బందితో మాట్లాడి బ్యాలెట్ బాక్స్‌లు, పేపర్లను నిశితంగా పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్ఈసి నిబంధనల ప్రకారం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కోడ్ కఠినంగా అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలోపలికి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపులు, వీల్ చైర్ల వసతి కల్పించామని పేర్కొన్నారు. మొత్తం 28 వార్డుల్లోని 58 పోలింగ్ కేంద్రాల్లో 40,877 మంది ఓటర్లు తమ తీర్పును ఇవ్వనున్నారు. వీరిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళలు, 18 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహన కోసం 27 మంది రిటర్నింగ్ అధికారులు, 27 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ పరిధిలో కలిపి మొత్తం 210 మంది ప్రిసైడింగ్ అధికారులు, 210 మంది ఎపిఓలు, 630 మంది ఓపిఓలు విధులు నిర్వర్తించనున్నారు. ఓటర్లు తమ వద్ద ఒరిజినల్ ఓటరు గుర్తింపు కార్డు లేకపోయినా, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్ పోర్టు వంటి 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను పకడ్బందీగా రిసెప్షన్ సెంటర్లకు చేర్చి, ఈ నెల 13న సినారే కళా మందిర్‌లో ఓట్ల లెక్కింపు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహశీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే అధికారులైన జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసా చారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులున్నారు.

## కేవైసీ వివరాలను అప్డేట్ చేసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రతి బ్యాంకు ఖాతాదారుడు కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని కేడీసీసీబీ ఏటీఎం మీర్జా ఇంతియాజ్ అలీ బేగ్ అన్నారు. మండల కేంద్రంలో ని కేడీసీసీబీ బ్యాంకులో మంగళవారం పోస్టరు ఆవిష్కరించి మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఖాతా భద్రత కోసం తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ పథకాలపై వివరించారు. ఈనెల 13న మోట్లపల్లిలో ఆర్థిక అక్షరాస్యత పై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ కాల్వ శ్రీరాంపూర్ మేనేజర్ కరుణశ్రీ., ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ అజ్మీల్ అలీ, సిబ్బంది ఖాతాదారులు ఉన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా మూడు శస్త్రచికిత్సలు

**-వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి పేద రోగులకు అండగా నిలుస్తున్నారు. తాజాగా సుల్తానాబాద్ మండలానికి చెందిన 50 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రికి రాగా, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ పరీక్షలు నిర్వహించారు. సదరు మహిళ గర్భాశయ ముఖద్వారం వద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించిన వైద్యులు, తక్షణమే అత్యవసర శస్త్రచికిత్స చేసి దానిని తొలగించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ అనసూయతో పాటు డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. మరో ఘటనలో ఓదెల మండలానికి చెందిన 37 మరియు 41 సంవత్సరాల ఇద్దరు మహిళలు కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. వారికి పరీక్షలు నిర్వహించగా గాల్ బ్లాడర్ నెక్ (పిత్తాశయం) లో రాళ్లు ఉన్నట్లు తేలింది. లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం వీరికి అధునాతన పద్ధతిలో 'లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ' శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ సర్జరీలో జనరల్ సర్జన్లు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ రామమ్, డాక్టర్ భవాని మరియు డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ మూడు శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యంగా నవజాత శిశు కేంద్రం సేవలు, 2డి ఎకో, ఆధునిక లాప్రోస్కోపిక్ సర్జరీలు, యూరాలజీ మరియు రూట్ కెనాల్ వంటి సేవలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. వైద్య సేవలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను కలవవచ్చని డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ సర్వం సిద్ధం

**సీపీ అంబర్ కిషోర్ ఝూ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా మరియు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి మరియు మంచిర్యాల జోన్ల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తం 851 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, అందులో 338 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి అక్కడ ప్రత్యేక నిఘా ఉంచారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇప్పటివరకు సుమారు 9.58 లక్షల రూపాయల విలువైన నగదు, మద్యం, గంజాయి మరియు పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 282 మందిని బైండోవర్ చేయడంతో పాటు, లైసెన్స్ కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేయించారు. సరిహద్దు ప్రాంతాల్లోని 9 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగుతోంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం ఇద్దరు డీసీపీలు, ఏడుగురు ఏసీపీల పర్యవేక్షణలో సుమారు 1,500 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. క్విక్ రెస్పాన్స్ టీమ్స్, రూట్ మొబైల్ పార్టీలు మరియు ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటాయి. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా, డబ్బు, మద్యం పంపిణీ వంటి అక్రమాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

**-మండల విద్యాధికారి సరస్వతి**

జూలపల్లి, ప్రభాతవార్త:





జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ ని మండల విద్యాధికారి కె. సరస్వతి, మండల తాహసిల్దార్ సిరిపురం గిరి, ఆర్ ఐ భవాని ప్రసాద్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సరస్వతి మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులతో రాబోయే వార్షిక పరీక్షల ప్రిపరేషన్ గురించి చర్చించారు. విద్యార్థులు బాగా చదివి గొప్ప ఫలితాలు సాధించాలి. తల్లిదండ్రులకి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు సత్ప్రవర్తంతో కలిగి తద్వారా మంచి భవిష్యత్తు కలిగి ఉండాలని విద్యార్థులని ఆ వైపుగా ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి. సరిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీ వంశీకృష్ణ పుట్టినరోజు అన్నదానం

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యూఢిల్లీలో మానవతా కార్యక్రమం నిర్వహించారు రోడ్డు మీద నివసించే 100 మంది నిరుపేద ప్రజలు, వికలాంగులకు అన్నం, పండ్లు దానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఓదెల యువ నాయకుడు, కాక అభిమాని అల్లం సతీష్ ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ, ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లి రానున్న కాలంలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే నాయకులకు ఇలాంటి సేవా కార్యక్రమాలే నిజమైన గౌరవమని అన్నారు పేదలు, నిరుపేదలు, వికలాంగుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమకు సంతృప్తినిస్తుందని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో కోట మల్లేష్, కందుల సంపత్, బొడ్డు సుమన్ రాజయ్య, మల్లేష్, రవి, సురేష్ తదితరులు పాల్గొని సహకారం అందించారు.

# ఓటర్లను ప్రలోభాల గురుచేస్తున్నారు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాణికుముదినీకి
లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో-నప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోని జగిత్యాల ,రాయికల్ మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న ఎన్నికల్లో అధికార పార్టీ అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతోందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే తన అధికార బలంతో అధికారులను ప్రభావితం చేస్తూ, ఎన్నికల స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని ఆయన ఆరోపించారు.రాజ్యాంగ విధులను నీరుగారుస్తున్నారు అని భారత రాజ్యాంగంలోని 15వ విభాగంలో 324 నుండి 329 ఆర్టికల్స్ ప్రకారం ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని జీవన్ రెడ్డి గుర్తుచేశారు. ఒకవైపు సాంకేతికతను వాడుతూ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎన్నికల సంఘం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో జగిత్యాల ఎమ్మెల్యే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 50 వార్డుల్లో ఓటర్లను ఆకర్షించేందుకు విచ్చలవిడిగా మద్యం, నగదు పంపిణీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా, అధికారులపై ఒత్తిడి తెస్తూ అక్రమ మార్గాలను ప్రోత్సహిస్తున్నారని ప్రస్తుతం ఉన్న నిఘా విభాగాలకు తోడుగా,వెంటనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను రంగంలోకి దించి అక్రమ మద్యం, డబ్బు పంపిణీని అడ్డుకోవాలి.జిల్లా యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని,అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శక ఎన్నికలకు ఆదేశాలు జారీ చేయాలి అన్నారు ఓటర్లు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి, జగిత్యాల రాయికల్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- ◆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- ◆ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. రాజేందర్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన,నిరంతర వైద్య సేవలు అందేలా సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రామ్ అధికారి డా. రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎన్సీడీ కార్యక్రమానికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు,రికార్డులు ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పరిమితులను ఆయన సవివరంగా పరిశీలించారు. హైపర్‌టెన్షన్,డయాబెటిస్ స్క్రీనింగ్,కేసుల నమోదు, ఫాలోఅప్ విధానం,రిఫరల్ సేవలు,ఔషధాల



నిల్వ,వినియోగం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, ప్రామాణిక కార్యాచరణ విధానాల ప్రకారం అన్ని ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేయాలని,రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతీ ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచిం చారు.ఈకార్యక్రమలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎలాల అంజిత్ రెడ్డి,డాక్టర్ శివాని,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తాం

జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

గత 24 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ ఉద్యోగుల బిల్లులు చెల్లించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తామని జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ ఛైర్మన్ నారగోని సునీత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఓ కార్యాలయానికి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల కార్యచరణ సమితి ద్వారా తమ సమస్యలను తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశారు. గత 24 నెలలుగా ఆఫీస్ మెయింటెనెన్స్, అయినా కరెంట్ బిల్లు, ఇంటర్నెట్ బిల్లు, ప్రింటర్స్ పేపర్, మరియు స్టేషనరీ, బిల్లులు ఇవ్వకుండా మండల కార్యాలయంలో పనిచేసే ఉపాధి హామీ ఉద్యోగులు అప్పులు చేసి కార్యాలయ నిర్మాణ ఖర్చులు భరించాల్సి వస్తుందని గత 24 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు త్వరగా చెల్లించని యెడల రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అన్ని మండలాలలో ఈనెల 16వ తారీకు నుంచి ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తామని డిఆర్డిఓ కు వినతి పత్రం ఇచ్చినట్లు ఉపాధి హామీ జాక్ తెలిపింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ ఛైర్మన్ నారగోని సునీత మరియు ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, ఇసీల సంఘం నాయకులు మనోహర్ , ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, నరేందర్, గణేష్, విజయలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలో ఎం సి హెచ్ ఆర్ డి శిక్షణ అధికారులు


**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండలం లోని పాలంపేట గ్రామంలోని ప్రముఖ శైవక్షేత్రం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి హైదరాబాద్ సంస్థ లో శిక్షణ పొందుతున్న 75 మంది అధికారులు భారత్ దర్శన్ స్టడీ టూర్ లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. వారి వెంట ఎం సి హెచ్ ఆర్ డి అధికారులు, టూరిస్ట్ పోలీస్‌లు శ్రీనివాస్, భద్రు లు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

సర్పంచ్ వివాహ దినోత్సవ సందర్భంగా

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వివాహ దినోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్ట్ పివీరావు జన్మదిన వేడుకలు గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 10 మంది పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు, ఐదుగురు నిరుపేదలకు ఉచితంగా నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వీరిరువురిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బుర్ర తిరుపతి, కాపర్తి వెంకటేష్, కొండ్ర సుకుమార్, చిందం రమేష్, నల్లూరి లింగయ్య, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్, జ్యోతుల ప్రవీణ్, మల్యాల రమేష్, !!బొల్లపెల్లి సాయికుమార్, గాజు రఘుపతి, దొంతుల మణికంఠ, మీసేవ మహేందర్, సుంకే ప్రవీణ్, రిటైర్డ్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీ ్మనారాయణ, గౌతం శంకరయ్య, ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రెడ్డి రమేష్, రత్నాపూర్ లో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, తన్నీరు ప్రదీప్, పత్తి దామోదర్, సందవేన కుమార్, కొండు అంజన్న, బోగే సతీష్, నగునూరి సతీష్, సోమారపు కనకయ్య, మెడగొండ తిరుపతి, కొవ్వూరి శ్రీకర్, అమరగొండ శ్రీనివాస్, పీట్ల శేఖర్, దండే తిరుపతి, గుమ్మడి ప్రసాద్, కట్టెకోల ఓదెలు, సెంటినరీ కాలనీ లోని రామాలయం, సాయిబాబా దేవాలయంలో పూజారులు గోవర్ధనగిరి వేణుమనోహరచార్యులు, గోవర్ధనగిరి శ్యామసుందర చార్యులు, వాలీ బాల్ టీం సభ్యులు డా.బొద్దుల జగన్, రొడ్డ శ్రీనివాస్, బుడిగె శ్రీధర్, బురుగు రాజు, బుద్దుల రవీందర్, ఆవునూరి శ్యామ్, దేవ శ్రీనివాస్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## పోలింగ్ బూత్ ఏర్పాట్ల పరిశీలన

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్, ఆర్డిఓ శ్రీనివాస్ మంగళవారం కమిషనర్ టి మోహన్ తో కలిసి పోలింగ్ బూత్ లను పరిశీలించారు. పట్టణంలోని 6, 7,15,16,18 వ వార్డులలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్ పోలింగ్ బూత్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆయన వెంట కమిషనర్ టి.మోహన్, డిఈ నాగేశ్వరరావు, టిఎంసి సోమిడి శివ, ముజీబ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టిన పాఠశాల బస్సు

మల్లాపూర్,ప్రభాతవార్త:




మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులో మెటుపల్లికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సు ద్విచక్ర వాహనాన్ని తప్పించపోయి చెట్టుకు డీకొట్టిన ఘటన మంగళవారం చోటుచే సుకుంది. వివరాల్లోకి వెళితే.. స్థానికుల కథనం ప్రకారం.. మెట్ పల్లి పట్టణంలోని శ్రీ విజయ సాయి హై స్కూల్ బస్సు ద్విచక్ర వాహనాన్నిను తప్పించబోయి అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది.కాగా స్కూల్ బస్సులో సుమారుగా 20 మంది విద్యార్థులు ఉండగా.. బస్సు ముందు భాగం అద్దాలు పగలడంతో ఓ విద్యార్థుడికి తలకు గాయాలయ్యాయి.మండలంలోని కొత్త దామరాజ్ పల్లి గ్రామానికి చెందిన గడ్డల స్వామి సాహితీ దంపతులకు కుమారుడు హనీష్,కూతురు లావాన్షి కలరు.మెట్ పల్లి పట్టణంలోని శ్రీ విజయ సాయి హై స్కూల్లో హనీష్ మూడవ తరగతి,లావాన్షి రెండవ తరగతి చదువుతోంది.రోజు మాదిరిగానే కొత్త ధామరాజు పల్లి గ్రామం నుండి మెట్పల్లి కి మంగళవారం వెళ్లి తిరిగి వస్తుండగా..మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బస్సు ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి చెట్టును ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న హనీష్ కు తలకు గాయాలవగా అంబులెన్స్ లో మెటుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న మిగతా విద్యార్థులు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని 108 అంబులెన్స్ సిబ్బందికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ వాహన స్థానంలో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ వాహనాన్ని మంగళవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు.వాహనంలోని ట్రాన్స్పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రిలేటర్, మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ



ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలిపారు . వాహనంలోని రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్లాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు . రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39!!వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో!!117 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో!!39,942!!మంది పురుషులు, 42,011!!మంది మహిళా ఓటర్లు, 06!!ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో!!15 మందిని నియమించామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు!!140 !!మందిని నియామకం చేశామని తెలిపారు .

# సిరిసిల్ల వార్త

## చదువుకున్న స్కూల్ ని సందర్శించిన ఎన్నికల కమిషనర్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో చదువుకున్న పాఠశాలను తెలంగాణ ఎన్నికల కమిషనర్ మకరందు మంగళవారం సందర్శించారు. పట్టణంలోని 39 వార్డు లోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జగన్ ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల నిబంధనలు ఉన్నందున విద్యార్థులతో మాట్లాడలేకపోతున్నానని తెలిపారు

## జిల్లా స్థాయి కరాటేలో కందికట్కూర్ విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వేములవాడలో జరిగిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో కందికట్కూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు.తూటి నిత్యశ్రీ రెండవ స్థానంలో,తూటి అశ్విత,ముత్త సౌమ్య, టేకు శ్రావణి మూడవ స్థానాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ మంగళవారం తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరాటే ఉపాధ్యాయులు పసుల బాలరాజు, ఉపాధ్యాయులు అభినందించారు

## మారుమూల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని మారుమూల గ్రామమైన బోటి మీది పల్లెను గ్రామస్తుల సహకారముతో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ గౌరవేణి శ్రీవాణి సుమన్ అన్నారు.మంగళవారం జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలోప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ గౌరవేని లతిగా నరేష్,కార్యదర్శి గిరిజ,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న బీజేపీ సర్కార్

రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చీకటి వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని భారత వ్యవసాయరంగాన్ని మోడీ ప్రభుత్వం ట్రంపుకు తాకట్టు పెడుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆరోపించారు. మంగళవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్ లో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర ట్రేడ్ డీల్ మూలంగా ఉత్పత్తులపై డ్యూటీ తగ్గింపు, సోయాబీన్, మొక్కజొన్న రైతులకు గడ్డు కాలమే అని అన్నారు.500 బిలియన్ డాలర్ల వ్యాపారం పేరిట దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టె ప్రయత్నం జరుగుతుందని, తక్కువ ధరలకు చమురు ఇస్తున్నా కొనుగోళ్లను ఆవిమర్శించారుచేస్తుందన్నారు

## వైభవంగా అతిరుద్ర మహాయాగం

అభిషేకంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని హరిహర దేవాలయంలో అతిరుద్ర మహాయాగం మంగళవారము వైభవం జరిగింది. అతిరుద్ర మహాయాగంలో భాగంగా కాశీ విశ్వనాథ మందిరం ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. అభిషేక మహాయాగంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శత చండి పురశ్చరణ పూర్వక అతిరుద్ర మహాయాగం ఆదివారం వరకు కొనసాగనుంది. కార్యనిర్వాహకులు వ్యాసోజుల రామశర్మ, దేశపతి సుదర్శన శర్మ, వ్యాసోజుల రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో యాగం నిర్వహిస్తున్నారు. మండలానికి చెందిన పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో యాగంలో పాల్గొంటున్నారు.

## దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న దేశవ్యాపిత " సార్వత్రిక సమ్మె " లో పరిశ్రమలు బందు చేసి కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మోడీ కార్యపండ రాహుల్ పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కోహెడ మండలములో పులి సంచరిస్తుందన్న సమాచారముతోఇల్లంతకుంట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి అంజలి సూచించారు. రేపాక గ్రామములో సర్పంచ్ అధ్యక్షతన మంగళవారం రైతులతో సమావేశం అయ్యారు. రైతులు ముఖ్యంగా రాత్రి వేళల్లోజాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోసెక్షన్ అధికారి శ్రవణ్ కుమార్, ఉప సర్పంచ్ మహేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుదాం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పత్తికుంటపల్లె సర్పంచ్ జుట్టు శేఖర్ అన్నారు.మంగళవారం పంచాయితీ ఆవరణలోజరిగిన గ్రామ సభకు ఆయన అధ్యక్షత వహించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలోప్రజల సహకారం అవసరం అన్నారు.మౌలిక వసతులు రోడ్లు, తాగునీరు,విద్యుత్, ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.రెండు సంవత్సరాలకు గాను గ్రామంలో చేపట్టాల్సిన సి.సి. రోడ్లు,డ్రైనేజీ పనులతో కూడిన యాక్షన్ ప్లాన్కు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయి సుధ,ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి, వార్డు సభ్యులు జుట్టు రాజమని,పావని,భారతి,రవి,మల్లయ్య,పూజ గ్రామ ప్రజలు తిరుపతి రెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రంలోని బి ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విధులకు సంబందించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భం గా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 136 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల కోసం 900 మంది పోలీస్ సిబ్బంది నియమించబడినట్లు పేర్కొన్నారు.పోలింగ్ సామగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 45 రూట్లలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భద్రతా



చర్యలలో భాగంగా 4 గురు డీఎస్పీలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 11 మంది సీఐలతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, అలాగే ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, సి.ఐ లు కరుణాకర్,సుధాకర్, రవి, రామ్ నరసింహారెడ్డి,ఆర్.ఐ లు వేణు, మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కేవైసీ అప్డేట్‌తోనే భద్రమైన బ్యాంకింగ్

**-ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపుదలే లక్ష్యం**

**-యూనియన్ బ్యాంక్ ఏజిఎం శ్రీలత**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



నిజామాబాద్ జిల్లా పరిధిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గంగారాం తండా గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ ఏజిఎం శ్రీలత మాట్లాడుతూ ఈ ఏడాది ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల ప్రధాన అంశం కేవైసీ నవీకరణ – సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు అనే అంశంపై కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ప్రజల్లో సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడం, ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను నవీకరించుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, సైబర్ మోసాలపై జాగ్రత్తలు పాటించడం, ఆర్థిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రతి ఖాతాదారుడు తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను వెంటనే నవీకరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేవైసీ నవీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండటమే కాకుండా, ఖాతాల దుర్వినియోగాన్ని నివారించవచ్చని, లావాదేవీలు మరింత భద్రమవుతాయని పేర్కొన్నారు. అలాగే ప్రజలు తమ ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డులు వంటి గోప్యమైన బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని, అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించాలని సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా గ్రామ సభలు, వినియోగదారుల సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, ఆర్థిక విద్యా శిబిరాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సురక్షిత డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు అలవాట్లు, బాధ్యతాయుత ఆర్థిక ప్రణాళిక, ప్రభుత్వ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, ఏపిఎం మల్లేశం, ఎంఎస్ అధ్యక్షురాలు పద్మ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, సర్పంచ్ వినోద్ నాయక్, కార్యదర్శి రమేష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, కృష్ణవేణి, నరేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు,**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల మరియు రాయికల్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ తో కలిసి పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియతో పాటు అక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ సామాగ్రి తీసుకువెళుతున్న అధికారులతో, ఉద్యోగులతో మాట్లాడారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని, ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా, అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు పోలింగ్ అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు గౌతమ్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివో తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ధర్మపురి కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ వారితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామాగ్రిని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామాగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనల కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యాలయానికి యూబీఐ వాటర్ డిస్పెన్సర్ విరాళం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని సెర్ప్ శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొడిమ్యాల బ్రాంచ్ ఆధ్వర్యంలో వాటర్ డిస్పెన్సర్‌ను రీజినల్ డిప్యూటీ మేనేజర్ (నిజామాబాద్) శ్రీలత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందించే కార్యాలయాల్లో మౌలిక వసతులు మెరుగుపడటం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బ్యాంకులు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పేర్కొన్నారు. సెర్ప్ కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్ అందజేయడం ద్వారా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలకు సౌకర్యం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. సెర్ప్ కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్ అందించినందుకు శ్రీ దుర్గ మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మతో పాటు సెర్ప్ సిబ్బంది యూబీఐ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంక్ సహకారం వల్ల ప్రజా సేవలు మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యూబీఐ



బ్రాంచ్ మేనేజర్ సంజీవ్, రీజినల్ ఆఫీసర్ వైభవ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంకుమార్, ఎపియం మల్లేశం, బ్యాంక్ అప్రైసర్ స్వామి, సీసీలు మరియా, కమలాకుమారి, విఓఏలు, సిఎఫ్ఎల్ నరేష్, శంకర్, కృష్ణలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని జగిత్యాల సహాయ కార్మిక కమిషనర్ ఒక ప్రకటనలో ఆదేశించారు.జిల్లాలోని మున్సిపల్ పరిధిలో ఉన్న దుకాణాలు, వ్యాపార సంస్థలు, ఫ్యాక్టరీలు వాణిజ్య సంస్థల యజమానులు తమ వద్ద పనిచేసే కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు దుకాణములు సంస్థల చట్టం 1988, సెక్షన్ 31 సబ్ సెక్షన్ 2 ప్రకారం ఎన్నికల రోజున కార్మికులకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం యజమానుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ఈ ఉత్తర్వులను ఎవరైనా యజమానులు ఉల్లంఘిస్తే,చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. ఓటర్లందరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు

# ఆన్ లైన్ మోసాలపై ప్రజలు జాగ్రత్త

## యూబీఐ డిప్యూటీ రీజినల్ హెడ్ రాధాకృష్ణన్ వెల్ది లో

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త:

ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వాట్సాప్ లో వచ్చే లింకులతో కేవైసీ చేయవద్దని వాటి వల్ల మోసం జరుగుతుందని యూబిఐ డిప్యూటీ రీజినల్ హెడ్ రాధాకృష్ణ న్ అన్నారు. మంగళవారం



మండలంలోని వెల్ది గ్రామపంచాయితీ కార్యాలయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఫిబ్రవరి 9, నుండి 13 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా వెల్ది లో కేవైసీ, ఆన్లైన్ మోసాల పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ రీజినల్ హెడ్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలను మాత్రమే చేయాలన్నారు న్నారు. కేవైసీ ని అప్డేట్ చేయడం,సికేవైసీ,మనీ మ్యూల్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్న. సోషల్ మీడియాలో, వాట్సాప్ లో భాగంగా తెలియని లింకులతో కేవైసీ చేయవద్దని,సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభాదాయకం కాదన్నారు. వెల్ది బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శివసాయి,కృష్ణ,విడ్స కౌన్సిలర్స్ క్రాంతి,శ్రీనివాస్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ లను పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 400 మంది విద్యార్థులకు పైగా పరీక్ష ప్యాడ్ లను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ పరీక్ష ప్యాడ్ లను అందజేస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు జిల్లా స్థాయిలో మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రావుల రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్లాపల్లి సర్పంచ్ సురము స్వప్న మహేందర్ రెడ్డి ఉప సర్పంచ్ లు మేకల మహేష్ బూడిద కిశోర్ వార్డు సభ్యులు నూనె సురేష్ వంగల శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ రాజేష్ వెంకన్న బోయిని తిరుపతి, దులుగుంటి సంజివ రెడ్డి, కొంటు రంజిత్ కుమార్ నార్ల అశోక్ లీదీ రఫీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ముదిమాణిక్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం తేదీ 9 ఫిబ్రవరి 2026 నుండి 13 ఫిబ్రవరి 2026 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా ముదిమాణిక్యంలో మంగళవారం



రోజున కేవైసీ పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్మాట్లాడుతూ కేవైసీ ని అప్డేట్ చేయడం, సికేవైసీ, మనీ మ్యూల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా తెలియని లింకులతో కేవైసీ చేయవద్దని, సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభదాయకం కాదు అని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వీడ్స్ సీఎఫ్ఎల్ నితిన్ మాట్లాడుతూ మన బ్యాంక్ అకౌంట్ లు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తగా వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్, ఉప్పసర్పంచ్ పర్షరాములువార్డు సభ్యులు శ్రీనివాస్, జగన్ వివోఏ సరళ, వసంత మహిళా మండలి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

## కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్నాయని, వాటిని తక్షణమే రద్దు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. రాఘవాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత కార్మికవర్గం ప్రాణత్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. గత ఆరేళ్లుగా కార్మికులు చేస్తున్న పోరాటాల వల్ల ఈ కోడ్ల అమలు ఆగిందని, అయితే 2025 నవంబర్ 21న నోటిఫికేషన్ జారీ చేసి కార్మికుల హక్కులను హరించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. ఈ కొత్త కోడ్లు అమలైతే గ్రామపంచాయతీ కార్మికులు అనుభవిస్తున్న కనీస సౌకర్యాలు కూడా కోల్పోతారని, వారు అనాథలుగా మారిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 12,790 పంచాయతీల్లో పని చేస్తున్న 60,000 మంది కార్మికులకు దక్కాల్సిన పీఎఫ్, ఈఎసఐ, బోనస్, పెన్షన్ వంటి హక్కులు ఈ మార్పుల వల్ల భవిష్యత్తులో కనుమరుగవుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం, నీటి సరఫరా వంటి నిరంతర సేవలు అందిస్తున్న కార్మికులను రక్షి ంచుకోవడానికి ఫిబ్రవరి 12న జరిగే పని బంద్ సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 4 లేబర్ చట్టాలను రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పరశురాం, అనిల్, సరిత, ప్రభాకర్, క్రాంతి కుమార్, రాజయ్య, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ లో వీడ్కోలు వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా సాధన చేసి ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల యొక్క కీర్తి ప్రతిష్టలను రెట్టింపు చేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్



వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ శివారులోనీ ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలకు చెందినటువంటి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటించడమే కాకుండా అమలుపరచాలన్నారు.తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలన్నారు. ఆ ప్రోత్సాహంతో వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చాలా సులభంగా చేదించగలుగుతారని అభిప్రాయపడ్డారు. 10వ తరగతి పరీక్షల్లో జాతీయస్థాయిలో ప్రతిభను చాటి అత్యుత్తమ మార్కులను సాధించాలని ఆకాంక్షి ంచారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేటువంటి పరీక్షల్లో ప్రతిభ చాటిన వారికి చాలా అవకాశాలు ఉంటాయని,ఉపకార వేతనాలను సైతం మ పొందవచ్చని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు, నాటికలు, ముఖ్యంగా బడిపంతులు గొప్ప పంతులు నాటిక అత్యంతం ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నాం

# పారమితలో అంబరాన్నంటిన వీడ్కోలు సంబరాలు

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:

కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ సి.బి.యస్.ఈ. స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన "మైత్రేయ" వీడ్కోలు సంబరాలు అంబరాన్నంటాయి. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. భారతీయ సంప్రదాయం ప్రకారం వెలిగించిన ఆ దీపం, విద్యార్థులు భవిష్యత్తు కూడా అంతే ఉజ్వలంగా ఉన్నతస్థాయిలో ముందుకువెళ్లాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగిస్తూ కేవలం పుస్తక జ్ఞానం, మార్కులే జీవితం కాదన్నారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని కూడా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచిం చారు. గత 11 సంవత్సరాలుగా పారమితలో విద్యనభ్యసించిన విద్యా ర్థులు.. నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ, ఆత్మనియంత్రణ వంటి ఉత్తమ లక్షణాలను పెంపొందించుకోవడం అభినందనీయమని కొనియా డారు. రేపటి సమాజంలో సవాళ్లను ఎదుర్కోవడానికి ఈ విలువలనే ఆయుధాలుగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దాదాపు ఒక దశాబ్ద కాలం పాటు ఒకే గొడుగు కింద కలిసి చదువుకున్న విద్యార్థులు, పాఠశాలను వీడి వెళ్తున్న తరుణంలో భావోద్వేగానికి లోనయ్యారు. వచ్చే బోర్డు పరీక్షల్లో అఖండ విజయం సాధించి, తల్లిదండ్రులకు విద్యాసంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో,భవానీ,నిఖిత, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో నేటి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## - రెండు మున్సిపాలిటీలను పరిశీలించిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ

జమ్మికుంట/హుజురాబాద్ ప్రభాతవార్త:

నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఎన్నికల అధికారులను, పోలింగ్ సిబ్బందిని, రెండు మున్సిపాలిటీలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబులు హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను సందర్శించి, పోలింగ్ ఎన్నికల అధికారులకు, సిబ్బందికి, బుధవారం జరగనున్న ఎన్నికల తీరుపై దీశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను స్ట్రాంగ్ రూమ్‌లను, ఓట్ల లెక్కింపు కేంద్రాలను అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, ఆర్టీవోలు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశ్విని హుజురాబాద్, జమ్మికుంట డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధి నిర్వహణలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా పకడ్బందీగా వ్యవహారించాలని, పోలింగ్ అధికారులకు ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని విధలైన ఏర్పాట్లు, వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా నిరంతరం ఉండాలని, ఓటు వేసే పోలింగ్ గదులలో స్పష్టమైన విద్యుత్ లైట్లు, గదిలోకి వెళ్లడానికి ర్యాంపులు, అన్ని విధలైన ఏర్పాట్లు ఉండే విధంగా ప్రతి అధికారి చూసుకోవాలి అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికీ అధికారులు ఎన్నికల నియమవాలి ప్రకారంగా అన్ని విధలైన అన్గాజర్‌లు సరిచూసుకోవాలని, ఎన్నికల సామాగ్రిని పరిశీలించుకోవాలని, ఆమె సిబ్బందికి సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు వచ్చిన పోలింగ్ ఏజెంట్‌ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్ చేసి, అన్ని సరిచూసుకోని, మాక్ పోలింగ్ నిర్వహించాలని, అనంతరం సరిగ్గా ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించాలని, రెండు పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల పోలింగ్ బూత్‌ల వద్ద, ఎలాంటి సమస్య ఉత్పన్నం అయిన అత్యవసరమైనటువంటి అధికారి నెంబర్‌కు ఫోన్ చేసి అప్పటికప్పుడు సమస్యను పరిష్కరించుకోవాలని సలహాలు సూచించారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో 60 వార్డులకు గాను, 120 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో 1500 మంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో రమేష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహసిల్దార్ నరేందర్, జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సోయాబ్ మహ్మద్, పలువురు పరిశీలకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**- హుజూరాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు**

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఎక్కడ ఎలాంటి అవంఛానీయ సంఘటనలు జరగకుండా హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో 300 మంది పోలీస్ సిబ్బందితో గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. హుజూరాబాద్‌లో పట్టణ సిఐ కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంటలో పట్టణ రామకృష్ణ గౌడ్, రూరల్ సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రెండు మున్సిపాలిటీల పరిధిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పాటు నాలుగురు ఎస్సైలు, 300 మంది సిబ్బంది పట్టణంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.






## బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్...

జమ్మికుంట/హుజురాబాద్ ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ మున్సిపాలిటీ లోని దమ్మక్కపేట చెందిన సీనియర్ నాయుడు రవీందర్ రెడ్డి మరియు అతని సతీమణి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందని, ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల పై అన్ని వర్గాల ప్రజలు విసుగుతో ఉన్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా తీళిళీ పార్టీ తన ఆధిపత్యాన్ని కొనసాగించిందని గుర్తుచేశారు. అదే విధంగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని నమ్మకంతో పార్టీ మారాను అని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతుల మన్ననలు పొందుతున్న నాయకుడని పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ధైర్యంగా నిలదీయడమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధి కౌశిక్ రెడ్డితోనే సాధ్యమని విశ్వసించి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నామని తెలిపారు.



## క్రెడిట్ కార్డు పేరుతో భారీ మోసం..

**- కమిషన్ ఆశ చూపి లక్షల దోపిడీ..**

**- ముఠా అరెస్ట్ చేసిన కమలాపూర్ పోలీసులు..**

**- 9 లక్షల రూపాయల అక్రమ సంపాదన..**

**- ఆన్‌లైన్ బెట్టింగ్, వినోద కార్యక్రమాలకు ఖర్చు..**

కమలాపూర్ ప్రభాతవార్త:

కమలాపూర్‌లో క్రెడిట్ కార్డు పేరుతో భారీ మోసం జరిగింది. కమిషన్ ఆశ చూపి లక్షల రూపాయలు దోపిడీ చేశారు. ఈ మోసానికి పాల్పడిన ముఠాను కమలాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కమలాపూర్ పెట్రోల్ బంకుల్లో క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేస్తే అదనంగా కమిషన్ ఇస్తామని ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్న ముఠాను హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. పెట్రోల్ బంకుల క్యాషియర్లు సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని నిందితులు ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేస్తే ప్రతి లావాదేవీపై అదనంగా కమిషన్ ఇస్తామని నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేసినట్లు చెప్పారు. కమలాపూర్ ఇండియన్ పెట్రోల్ బంక్‌కు చెందిన ఓ క్యాషియర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, వివిధ తేదీల్లో అతని నుంచి సుమారు రూ.49 వేల వరకు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ మొత్తాన్ని నిందితుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని తెలిపారు. ఇలాంటి మోసాల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.9 లక్షల వరకు అక్రమంగా సంపాదించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును నిందితులు ఆన్‌లైన్ బెట్టింగ్, వినోద కార్యక్రమాలు, విలాసవంతమైన జీవనశైలికి ఖర్చు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు ఏసీపీ తెలిపారు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుల కదలికలను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి బ్యాంక్ ఖాతాలు, మొబైల్ ఫోన్లను సీజ్ చేసి, మరింత లోతుగా విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మరికొందరు బాధితులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆన్‌లైన్, ఆర్థిక మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. తెలియని వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు పంపవద్దని, అనుమానాస్పద లావాదేవీలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కేసు దర్యాప్తును సమర్థంగా నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎస్సై దిలీప్, పీసీలు ఉదయ్ భాస్కర్‌లను ఏసీపీ ప్రశాంత్ రెడ్డి అభినందించారు.



# హుజూరాబాద్ వార్త



## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చర్యలు : ప్రసాద్ రావు

వైర టౌన్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)

మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యెక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలోక్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహనఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. సెక్షన్ 163 బిఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

## వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

వైరా టౌన్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షి స్తామని తెలిపారు. ప్రలోభాలకు గురి చేసే వారిపై నిఘా పెట్టాలని అన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైరా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**-ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్బన్ లోకల్ బాడీస్‌కు జరుగుతున్న రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం పోలింగ్ జరగనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలతో పాటు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు నిర్వహిస్తున్నామని వివరించారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి, మిగిలిన 123 వార్డుల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. ఓటర్ల సౌకర్యార్థం జిల్లావ్యాప్తంగా 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల



ప్రక్రియ అత్యంత పారదర్శకతతో జరిగేలా ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామని, సమస్యాత్మక కేంద్రాల వెలుపల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అవసరమైన సామాగ్రిని సక్రమంగా పంపిణీ చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**59 డివిజన్లలో బుధవారం పోలింగ్..**

**1.79 లక్షల ఓటర్లు సిద్ధం**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లకు కార్పొరేటర్ల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నగర పాలక సంస్థ విస్తరించి ఉన్న గోదావరిఖని, యైటింక్లయిన్ కాలనీ, ఎన్టీపీసీ, రామగుండం పట్టణాల్లో మొత్తం 59 డివిజన్లకు బుధవారం పోలింగ్ జరగనుంది. 1వ డివిజన్‌లో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఒక్క అభ్యర్థి మాత్రమే మిగలడంతో, ఆ డివిజన్ కార్పొరేటర్‌ను ఏకగ్రీవంగా ప్రకటించనున్నారు. మిగిలిన 59 డివిజన్లలో 59 మంది కార్పొరేటర్లను ఎన్నుకునేందుకు ఎన్నికలు జరుగుతుండగా, మొత్తం 1,79,624 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

**272 పోలింగ్ కేంద్రాలు.. 45 సమస్యాత్మకంగా గుర్తింపు**

నగర పాలక పరిధిలో మొత్తం 272 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వీటిలో సుమారు 45 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఎన్నికల నిర్వహణ కోసం 60 మంది రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించారు. అలాగే 272 మంది ప్రిసైడింగ్ అధికారులు, 272 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 816 మంది పోలింగ్ సిబ్బంది, అలాగే 60 మంది ఓట్ల లెక్కింపు అధికారులను నియమించినట్లు అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ వెల్లడించారు.

**పోలింగ్ సామగ్రి పంపిణీ పూర్తి**

మంగళవారం గోదావరిఖని శారదానగర్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల సిబ్బందిని ప్రత్యేక వాహనాల్లో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందనలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి జిల్లా కీర్తిని చాటారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రశంసించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే2026 పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు. కరాటే కట్టాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సహస్రతో పాటు, సిల్వర్ మెడల్స్ సాధించిన ఎస్.డి. అహ్మద్, హర్షవర్ధన్, సాహితి, శివ వర్ధినిలను కలెక్టర్ అభినందించి, వారిని తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్‌ను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన విజేతలు, కోచ్ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లన్న సన్నిధిలో ఎంపీ జన్మదిన వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదినం వేడుకలు స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అనంతరం ఆయ మాట్లాడుతూ వంశీ ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయుఆరోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ మల్లికార్జున స్వామి దీవెనలతో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు , ఎంపీ వంశీ కృష్ణల నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుకున్నారు యువ నాయకుడుగా పెద్దపల్లి పార్లమెంట్లో ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , తెలంగాణ ఉద్యమజరులు తదితరులు పాల్గొన్నారు...

# పెద్దపల్లి వార్త

## రేపటి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-సింగరేణి జేఏసీ పిలుపు**

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆర్జీ2 పరిధిలోని ఓసిపి3 కృషి భవన్, వర్క్ షాప్, సిహెచ్‌పి తదితర ప్రాంతాల్లో జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్స్ నిర్వహించారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారుతారని, సింగరేణిని కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు కేటాయించాలని, డిపెండెంట్ ఉద్యోగాలు, సొంత ఇంటి పథకం, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ మరియు కాంట్రాక్టు కార్మికుల వేతన సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కేంద్రం దిగిరాకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు వై.వి రావు, జిగురు రవీందర్, అన్నారావు, శాంసన్, సాంబశివరావు, మహేందర్, రాజసాగర్, సేగ్గం శంకర్, కుమారస్వామి, ఐఎన్టీయూసీ నేతలు కె. సత్యనారాయణ రెడ్డి, కె. రవీందర్, ఏ. రాజేశం, కనకయ్య, అశోక్, ప్రణయ్ భాస్కర; సిఐటియు నేతలు కె. ప్రవీణ్, వెంకన్న, మొగిలి, వినయ్, టీజీబీకేఎస్ నేతలు శ్రీనివాస రెడ్డి, తిరుపతి, సదయ్య, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం



వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పాటకుల మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జవ్వాజి చంద్రమోళి, చింతమల్ల మహేందర్, పాటకుల నవీన్, అరుణ్, పాటకుల ప్రణయ్, సాయి చరణ్, నాగరాజు, శ్రీనివాస్, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 14న కరీంనగర్‌లో 'మాదిగ మహాశక్తి' సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ అమలు, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో ఈ నెల 14న (శనివారం) కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ప్రతిమ మల్టిప్లెక్స్‌లో ఉదయం 10.30 గంటలకు మహాసదస్సు నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే డా. కవ్వం పల్లి సత్యనా రాయణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మాదిగలను అణగదొక్కే రాజకీయ శక్తులను ఎదిరించి, జనాభా దామాషా ప్రకారం అధికారాన్ని సాధించడమే ఈ సదస్సు ఉద్దేశ్యమని కోఆర్డినేటర్లు డా. రాజేందర్ ఆరెపల్లి, గజ్జెల స్వామి, నాగెల్లి దేవేందర్, బండ శ్రీనివాస్, ఆశంపల్లి నాగరాజు తెలిపారు. ఇది పార్టీలకతీతమైన ఆత్మాభిమాన కదలిక అని, సబ్బండ జాతులన్నీ ఏకమై సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

# గీతా కార్మికుల పెండింగ్ ఎక్స్ గ్రేషియాలు వెంటనే చెల్లించాలి

**గౌడ ప్రభంజనం సేవా**

**చారిటబుల్ కమిటీ డిమాండ్**

మల్యాల/ ప్రభాతవార్త




రాష్ట్రంలో కల్లుగీతా కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియాలను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా కొండగట్టు గౌడ ప్రభంజనం సేవా ట్రస్ట్ శ్రీ రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యాన్నధానం సత్రం గౌరవ అధ్యక్షులు గంధమల్ల రాములు గౌడ్, ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ లు ప్రభుత్వాన్ని కోరారు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కల్లుకి గీత వృత్తిపై ఆధారపడ్డ గీత కార్మికులు ప్రతి ఏటా దాదాపు 600 మంది వివిధ సంఘటనలో తాటి చెట్లపై నుండి జారి, అందులో 200 మంది వరకు మృత్యవాత పడుతున్నారని, ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయి వికలాంగులుగా మంచానికే పరిమితం అవుతున్నారని అన్నారు, తాటిచెట్లపై నుండి జారిపడి మరణించిన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియాలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ప్రభుత్వం పెండింగ్ ఎక్స్ గ్రేషియాలు చెల్లించాలని కోరారు, తాటి చెట్లపై నుండి జారిపడి చెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉన్న వారికి ప్రత్యేక ప్యాకేజీ సహాయం అందజేయాలని, 50 సంవత్సరాలు దాటిన గీతా కార్మికులకు 4 వేల పెన్షన్,హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందజేసే విధంగా ప్రభుత్వ హెల్త్ కార్డ్ లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తాటి చెట్లపై నుండి జారిపడి మరణించిన వారికి మరియు ఆబ్కారి శాఖ ద్వారా ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్క గీతా కార్మికుడు ఏ రకంగా మరణించిన వారికి తక్షణ సహాయం కింద లక్షరూపాయలను అందజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



# చొప్పదండి వార్త

## కొండగట్టు అంజన్న ఆలయానికి భక్తుల తాకిడి

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తులతో రద్దీగా మారింది, విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున వారి తల్లిదండ్రులతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు, వివిధ ప్రాంతాల నుండి భక్తులు కొండగట్టు అంజన్న ఆలయానికి తరలివచ్చారు, ఈ సందర్భంగా అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు, శ్రీ బేతల స్వామి ఆలయంలో కూడా భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు, వాహనాలు పార్కింగ్ లో భారీ సంఖ్యలో వాహనాలు తరలిరావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి, కొండగట్టు దిగివ స్టేజ్ వద్ద వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ మార్గం వెళ్లే భక్తులు బస్సుల తగినన్ని లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు,

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం మ్యాడం పల్లి గ్రామంలో మంగళ వారం పశుసంవర్ధక శాఖ, పశు గణన అభివృద్ధి సంస్థ ల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా, జిల్లా సంస్థ సూపర్వైజర్ నరసయ్య మాట్లాడుతూ, శీతా కాలం లో పశువులు ఎదకు వస్తాయని ,ఎదకు రాని వాటికి గర్భ కోశ వ్యాధి నివారణ చికిత్స జరపాల్సి ఉంటుంది అన్నారు, గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, పుట్టిన 15 రోజుల దూడలకు నట్టల నివారణ మందు తాగించి నట్లయితే అవి ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు, ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో 25 ఆవులు, 39 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్స నిర్వహించారు.జిల్లా వెటర్నరీ అధికారి. గ్రామ సర్పంచ్ గౌతం అంజయ్య , వార్డు సభ్యులు, పశు వైద్య సిబ్బంది శ్రీనివాస్, అనిత గోపాల మిత్రులు అంజయ్య, కిషోర్ ,మల్లేష్ పాడి రైతులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు కు కల్లెం రమేష్ ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని కాట్నపెల్లి గ్రామానికి చెందిన కల్లెం రమేష్ కు లూసియానా యూనివర్సిటీ అమెరికా2026 సంవత్సరం కు గాను సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి అందించే గౌరవ డాక్టరేట్ అవార్డు కు ఎంపిక అయినట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) అధికారులు రమేష్ కు సెలక్షన్ లెటర్ మంగళవారం అందించినట్లు తెలిపారు తాను సమాజంలో అందించిన సామాజిక సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు, తనను ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ కు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల రమేష్ ను పలువురు అభినందించారు ఈ అవార్డును మార్చి 08వ తేదిన దేశ రాజధాని ఢిల్లీలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందుకోనున్నారు

## ఈనెల 20 వరకే పత్తి కొనుగోలు

**ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎల్ రాజేశ్వరి**

చొప్పదండి ప్రభాతవార్త,

పత్తి కొనుగోలను ఫిబ్రవరి 20 వరకే సీసీఐ కొనుగోలు చేస్తుందని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎల్ రాజేశ్వరి తెలిపారు 2025 26 సంబంధించి పత్తి కొనుగోలను సిసిఐ చేనుందని ఈ కొనుగోలను ఈనెల 20 లో గానే కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కలయ విక్రయాలు జరుపుకోవాలని సూచించారు.

## ఎన్నికల విధుల్లో చేరిన సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త,

పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు చొప్పదండి పట్టణంలో 14 వార్డులు ఉండగా ఎన్నికల కోసం ఓటర్లకు అందుబాటులో ఉన్న సెంటర్లను కూడా ఏర్పాటు చేశారు 14 వార్డులకు 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులు సౌకర్యాలను కల్పించారు పట్టణంలో 13 వేలకు పైగా ఓట్లు ఉన్నాయి ప్రతి వార్డుకి రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు ఉద్యోగులకు కావలసిన వసతులను కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ తెలిపారు



## మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చొప్పదండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికలను సమర్ధవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించి మాట్లాడారు2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు2026లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ సీఐ ప్రదీప్ కుమార్ మండల తహసిల్దార్ నవీన్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి ఎంపీడీవో వేణుగోపాల్ రావు ఎంఈఓ పి మోహన్ మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గొల్లపల్లిలో ఆర్థిక అక్షరాష్యత పై అవగాహన

మల్యాల /ప్రభాతవార్త



ఆన్ లైన్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని కేడీసీసీ బ్యాంకు ధరూర్ శాఖ మేనేజర్ ఏ, పవన్ కుమార్ అన్నారు, మల్యాల మండలం గొల్లపల్లె గ్ర్రామలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు ,ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలు, బ్యాంకు డిపాజిట్ వడ్డీలపై, బ్యాంకు ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు వివిధ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు, అంతేకాకుండా, సైబర్ భద్రత, ఖాతా దారుల అప్రమత పై సూచనలు అందించారు, బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు, కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం, ఉప సర్పంచ్ ఎర్రయ్య, పోతారం సింగిల్ విండో సీఈవో కంటం గంగాధర్ పాల్గొన్నారు

## మల్యాల శివాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

మల్యాల ,/ప్రభాతవార్త

మల్యాల లోని పురాతనమైన శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు, ఈ సందర్భంగా, పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకుగాను ఆలయానికి రంగుల దీపాలతో అలంకరణ ,భక్తులకు సౌకర్యాలు కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నారు, కాగా ,ఈనెల 13వ శివపార్వతుల కళ్యాణం, 15 న గ్రామంలో ప్రధాన వీధుల గుండా శివపార్వతుల ఉత్సవపూర్తుల శోభాయాత్ర అనంతరం ఆలయంలో శ్రీ స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ, అభిషేకాలను ,పూజలను అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు,



# చిరుతపులి సంచారం

**-మర్తన్ పేటలో మేకల మందపై దాడి**

**-రెండు మేకలు హతం**

**-మరిమడ్ల ఘటన మరువక ముందే**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

చిరుత పులి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాల సమీపంలో పంది పై చిరుత దాడి చేసిన ఘటన మరువక ముందే మండలంలోని మర్తన్ పేట అటవీ ప్రాంతంలో మేకల మందపై చిరుత పులి దాడి చేయడంతో రెండు మేకలు హతమైన ఘటనతో స్థానికులు బందోళనకు గురవుతున్నారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన ఇరుమల్ల దేవయ్య అనే కాపరి తన మేకల మందను రోజువారిగా మేతకు తొలుకెళ్లాడు. ఇదే క్రమంలో గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో మేకలు మేస్తున్న తరుణంలో చిరుతపులి ఒక్కసారిగా మందపై దాడి చేసింది. దాడిలో చిరుత రెండు మేకలను హతం చేసి నోటితో ఇడ్చుకేలుతుండగా గమనించిన కాపరి



భయానికి గురై బిగ్గరగా కేకలు వేశాడు. దీంతో కేకలు విన్న చిరుత అక్కడి నుండి వెల్లిపోయి, సమీపంలోని గుట్ట ఎత్తు భాగంలో ఉన్న రాతి గుండుపై కూర్చుని ఎత్తుకెళ్లిన మేకలను ఆరగించినట్లు కాపరి తెలిపారు. దీంతో సుమారు రూ.25వేల విలువ గల మేకలను దాడిలో కోల్పోయినట్లు బాధితుడు వాపోయాడు. చిరుత దాడిలో మేకలు హతమైనట్లు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించేందుకు యత్నించగా ఫోన్ కలవడం లేదని పేర్కొన్నాడు. ఇప్పటికైన అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలను సేకరించి తగిన న్యాయం చేయాలని కాపారి వేడుకుంటున్నారు.

## ముఖ్యమంత్రికి వేములవాడ మహాశివరాత్రి జాతర ఆహ్వానం

వేములవాడ, ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి మహాశివరాత్రి జాతర మహోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సాదరంగా ఆహ్వానం పలికారు. మంగళవారం ముఖ్యమంత్రిని కలిసి మంత్రి, ఆమెతోపాటు దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈఓ రమాదేవి, ఆలయ అర్చకులు అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాన్ని బహుకరించారు.

## వేములవాడ భీమేశ్వర స్వామి సేవలో కాశీ విశ్వనాథ మందిర ప్రధాన అర్చకులు

వేములవాడ, ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ క్షేత్రాన్ని కాశీ విశ్వనాథ మందిర ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా కోడె మొక్కులను సమర్పించుకున్నారు.

## మహిళా సంఘం భవనానికి భూ విరాళం

ప్రభాతవార్త కోనరావుపేట:

మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామ మహిళా సంఘం భవన నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి లేనందున ఉప సర్పంచ్ నామవసంతా రామారావు మహిళా సంఘానికి భూమి విరాళంగా అందజేశారనీ సర్పంచ్ పసుల పోశయ్య తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న ఉపసర్పంచ్ నామ వసంతను గ్రామ పాలకవర్గం స్వశక్తి మహిళలు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూగ్రామ అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామ స్వశక్తి మహిళలు పాల్గొన్నారు



## దుర్గమ్మకు బోనాలు

**-పల్లిమక్తలో బోనాల సంబురాలు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని పల్లిమక్త గ్రామంలో దుర్గమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని ప్రతి ఇంటి నుండి అమ్మవారికి బోనం తీసి, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ శివారులో ఉన్న దుర్గమ్మ ఆలయానికి మహిళలు నెత్తిన బోనం పెట్టుకొని డప్పు చప్పుల మధ్య ఊరే ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బోనాల జాతరలో సర్పంచ్ జిన్నా అనూష, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

చందుర్తి ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు.చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రానున్న వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. పరీక్షల సమయం అత్యంత కీలకమైనదన్నారు. పరీక్షల కాలంలో సమయంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయవద్దన్నారు. సెల్ ఫోన్లు, సోషల్ మీడియా వంటి వ్యాపకాలకు దూరంగా ఉండలన్నారు. ఏకాగ్రతతో చదివినప్పుడే పాఠ్యాంశాలు బాగా గుర్తుంటాయని, ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది థీమ్ ఖిస్మార్ట్ టెక్, సేఫ్ ఛాయిసెస్ గురించి వివరిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హెచ్చరించారు. సాంకేతికతను జ్ఞాన సముపార్జన కోసం వాడాలే తప్ప, తప్పుదారి పట్టేందుకు కాదన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి ప్రభాతవార్త:



యూనియన్ బ్యాంకు సేవలను సద్విని చేసుకోవాలని యూనియన్ బ్యాంకు ఏజీఎం సురేష్ అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామపంచాయతి ఆవరణంలో యూనియన్ బ్యాంకు సేవలపై మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఆర్ బీ ఐ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2026 లో భాగంగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్యాల బ్రాంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.బ్యాంకు సేవలు,లావాదేవీలపై అవగాహన కల్పించారు, కేవైసీ అప్డేట్ సైబర్ మోసాల నివారణ, సురక్షిత బ్యాంకింగ్ సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో మల్యాల బ్యాంక్ మేనేజర్ తిరుపతి, చందుర్తి ఎంపీడీఓ రాధ ఎంపీవో ప్రదీప్, సర్పంచ్ శారద, ఉపసర్పంచ్ నరేష్ వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నరేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ

ప్రభాతవార్త కోనరావుపేట:



వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన గజ్జల ఆనందం అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందగ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాపథకం కింద రూ.2లక్షల పరిహారం మంజూరైనట్లు కొనరావుపేట లోని కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దేవరాజు తెలిపారు. మంగళవారం బ్యాంకు కార్యాలయంలో ఆయన భార్య గజ్జల సుజాతకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రావు బ్యాంకు సిబ్బంది విజయ్ నరేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## మరిమడ్ల లో అన్నదానం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



మండలంలోని మరిమడ్ల గ్రామంలో పరమేశ్వర శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో శివమాల వేసుకున్న దీక్షపరుల కోసం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ దీక్ష పరులు పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక్కడ దిలీప్,వేణు,శ్రీనివాస్,రమేష్,రాజు, దేవానర్ష, లింగం,రాజమల్లేశం, గంగాధర్ లు పాలుగోన్నారు.

# నేడు ఓటర్ తీర్పు

## ఓటు హక్కును వినియోగించుకోనున్నా ప్రజలు

మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపాలిటీలో నీ పదమూడు వార్డులో కౌన్సిలర్లను ఎన్నుకోవడానికి నేడు పట్టణంలోని ప్రజలు ఓటు హక్కును వినియోగించు కొనున్నారు. 13 వార్డులకు గాను మొత్తం 12,400 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కొనున్నారు. వీరిలో పురుషుల కన్నా మహిళల ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవటానికి మున్సిపల్ అధికారులు 26 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. ప్రతి బూత్ వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు తో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు




చేశారు. పోలింగ్ కేంద్రాల తో పాటు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, డిసిపి పరిశీలించారు. మంగళవారం సాయంత్రానికి ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఏర్పాట్లను చేసుకున్నారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండటంతో ఆయా పార్టీల నాయకులు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# సమ్మెకు దూరంగా ఉండండి: జి.యం.లు

రామగిరి ప్రభాతవార్త:



కొన్ని కార్మిక సంఘాలు ఈనెల 12న తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజరు సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 12 న సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధిపతులతో మంగళ వారం జిఎం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి ఉద్యోగులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కావని అన్నారు. దీనిపై సంబంధిత ఉద్యోగులకు అవగాహన కల్పించి సమ్మెకు దూరంగా ఉండాలని తెలియజేయాలన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉన్నందున సమ్మెకు దూరంగా ఉండాలని ఉద్యోగులను కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, సమ్మెలో పాల్గొనడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా, ఉద్యోగులు కూడా వేతనాలు కోల్పోయి నష్టపోతారని అన్నారు. కావున ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి. సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు, మురళీ కృష్ణ, సుదర్శనం, రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, ఉదయ్ భాస్కర్, సి.జె.సురేఖ, కళ్యాణ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, పాపయ్య, రాజేశ్వరి, వివిధ గనుల అధికారులు, సంక్షేమాధికారులు, పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

### వినియోగదారులకు యూనియన్ బ్యాంకు అవగాహన

రామగిరి ప్రభాతవార్త: ప్రతి వినియోగదారుడు కేవైసీ(నో యువర్ కస్టమర్) తప్పనిసరిగా చేయించుకోవాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజారాణి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తర మురళి అన్నారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్2026 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి09 నుండి 13వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారునికి బ్యాంకు ఖాతా తెరవడానికి, నిర్వహించడానికి ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు. బ్యాంకు ఖాతా తెరవడానికి ఒక ఫిగుర్తింపు ప్రమాణపత్రంఫి, ఇంకా ఫిచిరునామా ప్రమాణపత్రం తో పాటు ఇటీవల ఫోటోగ్రాఫ్ ఒకటి చాలు అని, మీ ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్స్ ఐడెంటిటీ కార్డ్, పాస్పోర్ట్ లేదా ఎన్ఆర్ఈజీపి కార్డు గుర్తింపు ఇంకా చిరునామా ప్రమాణపత్రం, రెండిటికీ పనికొస్తుందని, ప్యాన్ కార్డ్ గుర్తింపు ప్రమాణపత్రం గా మాత్రమే పనికొస్తుందన్నారు. మీ ప్రస్తుత చిరునామా మీ బ్యాంక్ ఇవ్వబడిన అడ్రస్ ప్రూఫ్ ప్రకారంగా లేకపోతే, మీ కొత్త చిరునామా తెలియజేసేందుకు ఒక మామూలు స్పష్టీకరణ పత్రం, గుర్తింపు మరియు చిరునామా ప్రమాణపత్రాల




లేకపోయినా కూడా మీ ఇటీవల ఫోటోగ్రఫీ ఇంకా సంతకంతో మీరు ఒక సేవింగ్స్ బ్యాంక్ లఘు ఖాతా తెరవొచ్చని, రూ. 50,000 వరకు అకౌంట్ బ్యాలెన్స్, నెలకు రూ.10,000/ వరకు విత్ డ్రాల్స్, ఇంకా ఆర్థిక సంవత్సరానికి మొత్తంగా రూ.1 లక్ష వరకు క్రెడిట్స్ సదుపాయం చక్కగా పొందవచ్చని, మీ రిస్క్ ప్రొఫైల్ ని బట్టి బ్యాంకులు 2, 8 లేదా 10 సంవత్సరాలకి ఒకసారి మాత్రమే కేవైసీ వివరాలను తిరిగి ఖాయపరచవలసి ఉంటుందని, కేవైసీ ప్రక్రియ వల్ల ఏదైనా కష్టం అనిపిస్తే, దయచేసి మీ బ్యాంక్ ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, మాజీ వార్డు సభ్యులు కొప్పూరి సురేష్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ చైతన్య, క్యాషియర్ శ్రీధర్, ప్రతిభ, దర్శుల తిరుపతి, విడ్స్ సంస్థ నుండి అశోక్, రవి, సుధాకర్, సందవేన కుమార్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, సిఏ కలికోట సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## శివరాత్రికి ప్రత్యేక బస్సులు



మంథని ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా మంథని బస్టాండ్ నుండి కాళేశ్వరం వేలాల జాతరకు ఈనెల 14 నుండి 16 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ తెలిపారు. మంథని నుండి కాళేశ్వరం కు పెద్దలకు ఫుల్ టిక్కెట్టు రూ .140 పిల్లలకు హాఫ్ టికెట్ రూ.80 అదేవిధంగా మంథని నుండి వేలాల కు పెద్దలకు ఫుల్ టికెట్ రూ.70 పిల్లలకు హాఫ్ టికెట్ రూ.50 చార్జీ ఉంటుందని ఆయన తెలిపారు. ఇట్టి బస్సులలో మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలియజేశారు. కావున మంథని పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

## అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన డైరెక్టర్ఇఅండ్ఎం

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్ ఇ అండ్ ఎం యం.తిరుమలరావు మంగళవారం సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పుష్ప గుచ్ఛన్ని అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. తదుపరి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు. వారు మట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం డివీ 2, వి2 ఫ్లషింగ్ ప్లాంట్స్ లను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, మేనేజర్ పెంచలయ్య, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

రామగిరి ప్రభాత వార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బూన వెంకటరమణ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో మంగళవారం భీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, వారికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రతి బ్యాంకు ఖాతాదారునికి కేవైసీ తప్పనిసరి

## -యూనియన్ బ్యాంకు రీజినల్ డీజీఎం అపర్ణ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త: ప్రతి బ్యాంకు ఖాతాదారునికి కేవైసీ తప్పనిసరని, ఉన్నవారు అప్ గ్రేడ్ చేయించుకోవాలని మంథని యూనియన్ బ్యాంకు రీజినల్ డిజిఎం అపర్ణ రెడ్డి కోరారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల మేరకు దేశంలోని బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సా వాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మంథని యూనియన్ బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో కేవైసీ స్కీం మీద అవగాహన కల్పించేందుకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అపర్ణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు కేవైసీ కలిగి ఉండాలని, లేని చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పొదుపు చేసుకోవాలన్నారు. మోసగాళ్ల బారిన పడవద్దని హితవు పలికారు. విద్యార్థి దశ నుంచే పొదుపు, డిపాజిట్లు, ఆర్ డిలపై అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డిఎం సిహెచ్ వెంకటేశ్, బ్యాంకుల మేనేజర్లు మురళీ (రత్నాపూర్), గోపికృష్ణ (బేగంపేట్), సెంటినరీ కాలనీ స్టేటుబ్యాంకు మేనేజర్



# నేటి మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం

ధర్మపురి,ప్రభాతవార్త:





ధర్మపురి పట్టణంలో నేడు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం అధికారులు మంగళవారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ లు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. మున్సిపల్ పరిధిలో 15 వార్డుల్లో నిర్వహించనున్న పోలింగ్ కోసం 4 రూట్లను ఏర్పాటు చేసి,నలుగురు జోనల్ అధికారులను నియమించారు. అలాగే 29 పోలింగ్ కేంద్రాల గాను ఆరుగురు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఆరుగురు సహాయ ఎన్నికల అధికారులు, 175 మంది పోలింగ్ సిబ్బంది,ఇద్దరు టి ఓ టి లను కేటాయించారు. ఆయా రూట్లకు సంబంధించి అధికారులు,సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సామాగ్రితో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ సిబ్బందిని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.బుధవారం ఉదయం 7 గం .నుండి సాయంత్రం 10 గం.వరకు 5 వరకు పోలింగ్ నిర్వహించనుండగా, ఓటర్లు తాము ఓటు వేయడానికి 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నంచర్లలో గ్రామసభ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల గ్రామంలోసర్పంచ్ కుంటాల వనజశ్రీనివాస్ అధ్యక్షతన మొదటి సాధారణ గ్రామసభను మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యల గురించి చర్చించి, గ్రామస్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నవీన్ అంగన్వాడీ టీచర్లు ఆశవర్కర్లు,గ్రామ ప్రజలు,యువకులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎస్.ఈకి ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎస్.ఈ గంగాధర్‌ని ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ టిజిఎన్‌పిడిసిఎల్ కంపెనీ ప్రెసిడెంట్ పసుల రామస్వామి, కంపెనీ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్, సర్కిల్ ప్రెసిడెంట్ కె. సంపత్, సెక్రటరీ సిరిపల్లి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె సదానందం, ఎ. శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే డివిజన్ ప్రెసిడెంట్ నీర్వెట్ల కుమారస్వామి, సెక్రటరీ మేకల నాగరాజు, ట్రెజరర్ మంకాలి శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ పి. ధర్మసింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీనివాస్ ఉన్నారు.

## రాఘవపట్నంలో విద్యుత్ అధికారుల ప్రజాబాట

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రానున్న వేసవి కాలంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, మండలంలోని గొల్లపల్లి సెక్షన్ పరిధిలోని రాఘవపట్నం గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఈ వరుణ్ కుమార్, ఏఈ రాకేష్ కుమార్ తో పాటు విద్యుత్ సిబ్బంది గ్రామంలోని డీటీఆర్‌లు, విద్యుత్ పంపిణీ లైన్లను పరిశీలించారు. దెబ్బతిన్న హెచ్‌జీ, ఎల్‌టి ఫ్యూజ్‌లను మార్పిడి చేసి, వాటికి తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో రెండు 25 కేవీఏ నియంత్రికలను ఏర్పాటు చేశారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని వినియోగదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని అరవింద్, ఉపసర్పంచ్ శిరవేణి రవి, వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

మణుగూరు ఏరియా కార్మిక సంఘాల జే ఏ సీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జేఏసీ ) ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బొగ్గు గనుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం వ జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రైవేటీకరణ ద్వారాలు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని అన్నారు. బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతోపాటు ముఖ్యంగా సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేయడాని కుట్ర జరుగుతుందని అన్నారు. ఈ 12 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బొగ్గు గని కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## నందిపల్లె పాఠశాలను సందర్శించిన డీఈవో

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నందిపల్లె ఎంపీపీ ఎస్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కె. రాము, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం. చంద్రశే ఖర్ రెడ్డి మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్రస్తుత 2025-26 విద్యా సంవత్స రానికి గాను ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా, మూడో తరగతి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల భాషా, గణిత నైపుణ్యాలను నేరుగా పరీక్షించి, వారి ప్రతిభపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు ప్రధానోపాధ్యాయుడు లక్కం రమేష్, సహ ఉపాధ్యాయురాలు రామగిరి ఆదిత్యలను శాలువలతో సత్కరించారు. విద్యార్థులను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చెరుకు రాజన్న పాల్గొన్నారు.

## మద్దునూరులో చట్టాలపై అవగాహన కల్పించిన సఖీ బృందం

బుగ్గారం ప్రభాతవార్త:





బుగ్గారం మండలంలోని మద్దునూరు గ్రామంలోమంగళవారం రోజున స ఖినిర్వాహకురాలు కట్కూరి లావణ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,శ్రీ వాణి విద్యాలయం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కట్కూరి లావణ్య మాట్లాడుతూ మొదట సఖి అందించే ఐదు రకాల సేవలు, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి వివరిస్తూ, బాధిత మహిళ సఖి సెంటర్ కు వస్తే తనకు సఖి సెంటర్లో తాత్కాలిక వసతి,వైద్య సహాయం,కౌన్సిలింగ్ సహాయం,పోలీస్ సహాయం, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఫ్రీగా లాయర్ ను ఇచ్చి ఏ విధంగా సహాయం చేస్తారో వివరించడం జరిగింది. అన్ని సఖి సెంటర్లో ఉచితంగా అందజేయబడతాయని తెలపడం జరిగింది. డొమెస్టిక్ వైలెన్స్ కేసుని సఖి సెంటర్ ద్వారా కోర్టులో వేసుకోవచ్చు అని వివరించడం జరిగింది. గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు,ఆడపిల్లల అక్రమ రవాణా, యాసిడ్ దాడులు ఇవి కాకుండా ఈ మధ్యకాలంలో బాలికలు మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపుల గురించి వివరిస్తూ పోక్సో చట్టం దాని ద్వారా అనుభవించే శిక్షల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. బాల బాలికలు, మహిళలు సొసైటీలో జరిగే అరాచకాలనుండి ఏవిధంగా తప్పించుకొని జాగ్రత్తగా మెలగాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాలిపెల్లి భారతి మహేష్, ఉపసర్పంచు,వార్డ్ సభ్యులు ప్రధానోపాధ్యాయులు మధుకర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు,పారామెడికల్ డబ్బెట అనురాధ మహిళా సాధికారత బృందం సభ్యు లు స్వప్న, గౌతమి తదితరులు పాల్గొనడం జరిగింది

# కార్యదర్శి కాసుల వేట..?


- పనికో రేటు,కార్యదర్శి రూటే సపరేటు
- ఓ మేజర్ పంచాయతీ కార్యదర్శితో అవస్థలు
- అధికారులకు తెలిసిన చర్యలు శూన్యం
- వద్దేవద్దంటున్న పాలకవర్గం, ప్రజలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరేందుకు ముఖ్య పాత్ర




పోషించాల్సిన గ్రామపంచాయతీ కార్యదర్శి కాసులకు కక్కుర్తి పడుతున్నాడు. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాల్సిన కార్యదర్శి పక్కదారి పడుతున్న సంఘటన పలువురిని కలవరపెడుతుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మట్టి సరఫరా మొదలుకోని మ్యారేజ్ సర్టిఫికెట్ వరకు పైసలు ఇస్తేనే ఆ కార్యదర్శి పనిచేస్తున్నాడు. నచ్చినన్ని పైసలు ఇస్తే తొందరగా పనిచేస్తుండగా తక్కువ పైసలు ఇచ్చిన వారికి తిప్పలు పెడుతునే ఉన్నాడు. ఇదంతా మండలంలోని ఓ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్వాకంతో స్థానికులకు అవస్థలు తప్పటం లేదు. ఆ కార్యదర్శి పెట్టిన తిప్పల్లో మచ్చుకకు కొన్ని.. ఏడాది క్రితం గ్రామానికి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టగా అప్పటి నుండి ఆ గ్రామంలో కష్టాలు మొదలయ్యాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం విధులు



నిర్వహించాలి ఉండగా ప్రజలకు కష్టాలు కొనితెచ్చి పెడుతున్నాడు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా బేస్మిట్‌లో బరంతి కోసం పలువురు లబ్ధిదారులు వెళ్లగా వారికి కావాల్సిన మట్టి ట్రిప్పు కొట్టేందుకు అనుమతి ఇచ్చి ఒక ట్రిప్పుకు రూ.100 వసూలు చేశాడు. అంతేకాకుండా ప్రధాన రోడ్డు వెంబడి ఖాళీ స్థలంలో పేదలు ఇల్లు నిర్మాంచుకోవాలంటే సేట్ బ్యాక్ అనుమతి తప్పనిసరి. ఇదే ఆదునుగా తీసుకుని కార్యాలయానికి చెల్లించాల్సిన రుసుముతో పాటు తన జేబులో నింపితేనే ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇస్తాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే కార్యాలయంలో మ్యారేజ్ సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు నిబంధనలు పాటిస్తునే అడిగినంత పైకం చెల్లించడంతో పాటు ఆప్లికెషన్ ఫారం పేరిట అదనంగా మరో రెండు వందలు దండుకుంటున్నాడు ఈ ఘనుడు. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామంలో ప్రతి పనికి వసూలు చేసిన ఘటనలు కనిపిస్తాయి. వార్డు సభ్యులు చెప్పిన పనులను సైతం లెక్కచేయకపోవడంతో ఈ కార్యదర్శి మాకొద్దంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమయినట్లు తెలిసింది. అంతేకాకుండా ప్రతి పనికో రేటు నిర్ణయించుకోని మండలంలో ఓ అధికారి అండదండలతో ఈ తంతు సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఈ కార్యదర్శిని బదిలీ చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు పాలకవర్గం స్థానికులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించే కార్యదర్శి బాధ్యతకే మచ్చ తెచ్చే విధంగా నడుచుకోవడంతో ప్రజలతో పాటు అధికారులకు కూడా ఆ కార్యదర్శి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# గత బారాస పాలనలో అధికారాన్ని దుర్వినియోగం చేశారు

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త:**



గత బిఆర్ఎస్ పాలనలో ఎన్నో రకాలుగా అధికారాన్ని దుర్వినియోగం చేశారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పాత్రికేయుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పుడు మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ పోలీసులను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో యాదాద్రిని అభివృద్ధి చేయగా, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో విస్మరించారని, అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ సైతం ఏం చేయలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గడిచిన రెండేళ్లలో సంస్కృతాంధ్ర కళాశాలను తిరిగి ప్రారంభించడం జరిగిందని, అలాగే డిగ్రీ కళాశాలను మంజూరు చేయించామని, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**-ఏఎస్పీ రుత్విక్ సాయి**

**-భక్తుల దర్శనానికి ఆటంకం కలగకూడదు**

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ రాజన్న క్షేత్రంలో మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మంగళవారం వారు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల రాకపోకల కోసం సిద్ధం చేసిన ఎంట్రీ మరియు ఎగ్జిట్ మార్గాలను నిశితంగా పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ సదుపాయాలు పకడ్బందీగా ఉండాలని, ముఖ్యంగా రద్దీ ఎక్కువగా



ఉండే ప్రాంతాల్లో భద్రతా చర్యలు మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించారు. జాతర సమయంలో భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఈఈ రాజేష్, ఆరఅండ్‌బీ డీఈ శాంతయ్య, డీఈ మైపాల్ రెడ్డి, ఆలయ ఇంచార్జ్ చానా స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్ శర్మతో పాటు పలువురు పోలీస్ అధికారులు, ఆలయ ఉద్యోగులు మరియు అర్చకులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**-మొత్తం ఆదాయం 29 లక్షల 60 వేల 333రూపాయలు**

**బీర్పూర్, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగినయి. జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన వేళ హుండీ లెక్కింపు మంగళవారం రోజున విప్పి లెక్కింపు చేపట్టగా హుండీ ద్వార ఆదాయం రూపాయలు 14లక్షల 43వేల 226 రూపాయలు మరియు మిశ్రమ బంగారం 17 గ్రాములు, మిశ్రమ వెండి 1 కిలో 400 గ్రాములు విదేశీ నోట్స్ 12, మరియు ఆలయ ఆదాయం వేలం ద్వారా 9లక్షల 24వేల500 రూపాయలు, టికెట్ల ద్వారా 5లక్షల 92 వేల 6 వందల ఏడు అన్నీ కలిపి ఈ సంవత్సరం మొత్తం ఆదాయం 29 లక్షల 60 వేల 333 రూపాయలు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఆదాయం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అత్యధికంగా 3 లక్షల 4 వేల 308 రుపాయలు వచ్చినట్టు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు ఎం రాజమోళి, దేవస్థానం రెనవేసన్ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్, బీర్ పూర్ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, మాజి కేడీసీసీ జిల్లా మెంబర్ రామచంద్రావు, మాజి ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ సర్పంచ్ శిల్పా రమేష్, దేవస్థానం రినోవేషన్ కమిటీ సభ్యులు బీర్పూర్ పోలీస్ సిబ్బంది అశోక్, శేఖర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, దేవస్థానం ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోష్ కుమార్ ఆచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, తిరుమల సేవ గ్రూప్ మరియు సభ్యులు దేవస్థానం సిబ్బంది వివిధ గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకు నెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. మంగళవారం సిరిసిల్ల , వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్ 17 జోనల్ టీమ్స్ 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో , రిసర్వ్ టీమ్స్ 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి, ఇన్స్పెక్టర్ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

